# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :34 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శనివారం 23-03-2024 పేజీలు:4 వెల: 2.00


## ఇండోనేషియా కొత్త అధ్యక్షుడిగా ప్రబోవో సుబియాంటో

ఇండోనేషియా,ప్రపంచంలో మూడో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన ఇండోనేషియాకు కొత్త అధ్యక్షుడిగా ప్రబోవో సుబియాంటో(72) ఎన్నికైనట్లుగా ఆ దేశ ఎన్నికల సంఘం బుధవారం తెలిపింది. రక్షణ మంత్రిగా ఉన్న ప్రబోవో ప్రస్తుతం అధ్యక్షుడు కాబోతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జోకో విడోడో పదవీకాలం ముగియడంతో కొత్త అధ్యక్షుడిగా సుబియాంటో ఇండోనేషియా పగ్గాలు చేపట్టనున్నారు. ఇండోనేషియా ఆర్మీలో పనిచేసిన ఆయన రక్షణ మంత్రిగా పనిచేశారు. సుబియాంటో, అతని వైస్ ప్రెసిడెంట్ 96 మిలియన్ల కన్నా ఎక్కువ ఓట్లు సాధించారు. మొత్తం కౌంట్‌లో దాదాపుగా 58.6 శాతం ఓట్లు వచ్చాయి. దీంతో తొలి రౌండ్ మెజారిటీతోనే వీరి విజయం కన్ఫామ్ అయింది. పోటీలో ఉన్న అనీస్ బస్వేదర్ దాదాపు 41 మిలియన్ ఓట్లు, 24.9 శాతం ఓట్లు సాధించారు.ఇండోనేషియా 5వ అధ్యక్ష ఎన్నికలకు ఫిబ్రవరి 14న జరగగా ఈరోజు ఫలితాలు వెలువడ్డాయి. వరసగా మూడోసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన సుబియాంటో ఈ సారి గెలుపొందారు. రెండుసార్లు ఆయన విడోడో చేతిలో ఓడిపోయి, ఈ సారి గెలిచారు.

## ఆ పిటీషన్లను వెనక్కి తీసుకున్న కేజ్రీవాల్



ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రెండు పిటీషన్లను ఆయన వెనక్కి తీసుకున్నారు.

ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడంతో అరెస్టు తప్పుబడుతూ అత్యవసర విచారణ చేయాలని రెండు పిటీషన్లు సుప్రీంలో దాఖలు చేశారు. కోర్టు విచారణకు కొంచెం ముందే రెండు పిటీషన్లను ఆయన లాయర్లు వెనక్కి తీసుకున్నారు. పిటీషన్లు ఎందుకు వెనక్కి తీసుకున్నారనేదానిపై లాయర్లు క్లారిటీ ఇచ్చినట్టు సమాచారం. అరెస్టుకు వ్యతిరేకంగా కాకుండా బెయిల్ వచ్చేవిధంగా పిటీషన్లను మూవ్ చేయాలని కేజ్రీవాల్ లాయర్లు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. బెయిల్ పిటీషన్లు దాఖలు చేస్తే త్వరగా బయటకు రావొచ్చనే ఉద్దేశంలో వారు ఉన్నట్టు తెలుస్తుంది.కొన్ని రోజుల క్రితం స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఏపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు చేసినప్పుడు అరెస్టుకు వ్యతిరేకంగా ఆయన లాయర్ల పిటీషన్లు దాఖలు చేశారు. దీంతో ఆయనకు బెయిల్ ఆలస్యంగా వచ్చిందనే చర్చ జరిగింది. ఇప్పుడు కేజ్రీవాల్ అరెస్టు జరిగిపోయిందని, బెయిల్ కోసం పిటీషన్లు మూవ్ చేసే సరిపోతుందని ఆయన లాయర్లు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం.

## లక్ష దాటిన లావాదేవీలపై నిఘా..అన్ని రాష్ట్రాలకు ఎన్నికల సంఘం ఆదేశం

న్యూఢిల్లీ: ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి అడ్డుకట్ట వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల నుంచి రూ.లక్ష దాటిన లావాదేవీలపై నిఘా ఉంచాలని రాష్ట్రాలకు ఈసీ లేఖ రాసింది. బ్యాంకు ఖాతాల నుంచి విత్‌డ్రా, డిపాజిట్ల వివరాలపై ఆరా తీయాలని సూచించారు. దేశవ్యాప్తంగా లోక్ సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ మేరకు లేఖ రాశారు. జిల్లా ఎన్నికల అధికారులు అన్ని బ్యాంకుల నుంచి రూ.లక్షకు పైగా లావాదేవీల వివరాలను తీసుకురావాలి. వాటిని విశ్లేషించే బాధ్యత సంబంధిత సిబ్బందికి అప్పగించాలి. ఎన్నికల సందర్భంగా ఒకే బ్యాంకు శాఖ నుంచి వివిధ బ్యాంకులకు నగదు బదిలీ అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి.కాగా.. ఓటర్లను ప్రభావితం చేసేందుకు వివిధ మార్గాల ద్వారా నగదు లావాదేవీలు చేపట్టే అవకాశం ఉంది. రాజకీయ పార్టీల ఖాతాల నుంచి తీసుకునే లావాదేవీలను పర్యవేక్షించాలి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి బ్యాంకు ఖాతాల నుంచి అతని భార్య, అభ్యర్థిపై ఆధారపడిన వ్యక్తి లక్షకు పైగా లావాదేవీలను అఫిడవిట్‌లో నమోదు చేయాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి



వెబ్‌సైట్‌లో వివరాలను అందుబాటులో ఉంచాలి. ఎన్నికల షెడ్యూల్ విడుదలకు రెండు నెలల ముందు జరిగిన లావాదేవీలను నిశితంగా పరిశీలించేందుకు ఏర్పాట్లు చేయాలి. రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు ఉపసంహరణ లేదా డిపాజిట్‌ను ఖచ్చితంగా పర్యవేక్షించాలి. సంబంధిత వివరాలను ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారులకు అందజేయాలని రాష్ట్రాలకు రాసిన లేఖలో ఈసీ పేర్కొంది.

## పవన్ మీద తీవ్ర విమర్శలు చేసిన మావో నేత...!

అమరావతి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడితే తాను చెగువెరా స్ఫూర్తిని తీసుకున్నానని తనకు కమ్యూనిస్టు భావజాలం ఇష్టమని చెబుతూ వచ్చారు. అయితే ఇటీవల కాలంలో ఆయన ఆ పదజాలాన్ని వాడడం లేదు. దానికి కారణం బీజేపీతో మిత్రుత్వం. ఆ పార్టీతో కలసి ఎన్నికల్లో పోటీ చేయడమే కాదు సుదీర్ఘకాలం మోడీ అధికారంలో ఉండాలని పవన్ గట్టిగా కోరుకుంటున్నారు / ఇదిలా ఉంటే పవన్ 2014 నుంచి 2024 మధ్యలో చాలా పార్టీలతో చెలిమి చేశారు. అవి చూస్తే కనుక 2014లో టీడీపీ బీజేపీ ఆ తరువాత 2919 వచ్చేనాటికి ఉభయ వామపక్షాలు, బీఎస్పీ వంటి వాటితో ఎన్నికల గోదాలోకి దిగారు. 2020 నుంచి బీజేపీతో పొత్తులో ఉన్న పవన్ 2023లో టీడీపీతో పొత్తు పెట్టుకున్నారు. 2024 ఎన్నికల కోసం మూడు పార్టీలూ కలిశాయి. కూటమి కట్టాయి. ఇదిలా ఉంటే పవన్ రాజకీయ విధానాల మీద ప్రత్యర్ధులు తరచూ విమర్శలు చేస్తూ ఉంటారు. ఆయన అన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకుంటున్నారు అని కూడా విమర్శిస్తూ ఉంటాయి. కానీ తొలిసారిగా పవన్ మీద మావోయిస్టులు విమర్శలు చేశారు. అది కూడా తీవ్ర స్థాయిలో. తాజాగా చూస్తే కనుక జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై మావోయిస్టు అగ్రనేత గణేశ్ లేఖ విడుదల చేశారు. పవన్ పై ఈ లేఖలో ఆయన తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ స్థాపించిన రోజు తమ పార్టీ కమ్యూనిస్టు భావజాలం గల పార్టీ అంటూ నేడు బీజేపీతో పొత్తు పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్‌కు స్థిరమైన రాజకీయ విధానం లేదన్నారు. ఆయనకు విశ్వసనీయత లేదంటూ హాట్ కామెంట్స్ చేయడం విశేషం. అంతే కాదు



రాజకీయ నేతగా చూస్తే కనుక పవన్ కల్యాణ్ కు విశ్వసనీయత చాలా తక్కువ అని గణేశ్ తాను రాసిన లేఖలో కోరారు. సినీ గ్లామర్, కాపు కులస్థుల గుర్తింపుతో రాజకీయ నిరుద్యోగులకు జనసేన ఒక వేదికగా మారిందని మావోయిస్టు గణేష్ తాను రాసిన లేఖ లో పేర్కొన్నారు. మొత్తం మీద ఈ లేఖ పవన్ కి షాక్ గా మారింది. ఆయన అనేక సందర్భాల్లో మాట్లాడుతూ తాను ఒకదశలో మావోయిస్టులలో కూడా కలసి పనిచేయాలనుకున్నానని ప్రచారంలో ఉంది. మరి కమ్యూనిస్టు భావజాలం పట్ల మావోల పట్ల పవన్ సానుభూతిగా ఉంటే మావోల వైపు నుంచి మాత్రం ఆయనకు ఘాటు లేఖలు వస్తున్నాయి. దీనికి జనసేన ఎలా రియాక్ట్ అవుతుందో చూడాల్సి ఉంది.

## తగ్గేదేలే.. పులివెందుల బరిలో నిలుస్తా.. షర్మిల



అమరావతి,ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఏపీ రాజకీయాలు రోజు రోజుకీ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఏడాది మారి ఎన్నికల ఏడాదిలో అడుగు పెట్టగానే వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరడంతో రాష్ట్ర రాజకీయాలలో కీలక మలుపుగా చెప్పకతప్పదు. నిజానికి షర్మిల తెలంగాణలో పార్టీ ప్రారంభించిన సమయంలోనో, లేక తెలంగాణ అసెంబ్లీ ఎన్ని కలకు ముందో కాంగ్రెస్ పార్టీలో చేరితే ఇంత ఎఫెక్ట్ కచ్చితంగా కనిపించేది కాదు. కానీ సార్వత్రిక ఎన్నికలకు ముందు, అది కూడా ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు కూడా జరగనున్న సమయంలో ఆమె హస్తం గూటికి చేరి అన్నపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టడం సంచలనానికి కారణమైంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె పగ్గాలు చేపట్టిన క్షణం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి, సొంత అన్నపై ఆమె చేస్తున్న విమర్శలు, ఆరోపణలు, జగన్ పాలనలోని అరాచకాలను ఎండగడుతున్న తీరు.. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒకింత జోష్ ను పెంచడం అటుంచి.. తాజాగా ఆమె పార్టీ హైకమాండ్ అనుమతిస్తే పులివెందుల బరిలో తన అన్నను ఢీకొనేందుకు సైతం సై అంటూ చేసిన ప్రకటన జగన్ ను, ఆయన పార్టీనీ షేక్ చేసేసిందని చెప్పొచ్చు. అసలు షర్మిల తనకు వ్యతిరేకంగా గళం ఎత్తడం మొదలు పెట్టగానే జగన్ ధైర్యం, స్థైర్యం మటుమాయమైపోయాయి. వాస్తవంగా చెప్పాలంటే.. ఐపాక్ సర్వేలైతేనేమి, జగన్ సొంతంగా చేయించుకున్న సర్వేలైతేనేమి రాష్ట్రంలో వైసీపీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నదని తేల్చేశాయి. దీంతో ఓటమి నుంచి తప్పించుకునేందుకు జగన్ ఎన్నో ఎత్తులు వేశారు. వ్యూహాలు రచించారు. వాటిలో జనసేన తెలుగుదేశంతో పొత్తు పెట్టుకోకుండా ఉండేందుకు చేసిన ప్రయత్నాలు ఉన్నాయి. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించలేదు. రెండు పార్టీలూ సమన్వయంతో పని చేయడమే కాకుండా, సీట్ల సర్దుబాటు విషయంలో కూడా ఇచ్చిపుచ్చుకునే ధోరణిని అవలంబించడంతో ఒకటి రెండు చోట్ల వినా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండానే తెలుగుదేశం, జనసేనల మైత్రీ బంధం బలపడింది. ఇక ఆ కూటమితో బీజేపీ కలవకుండా ఉండేందుకు జగన్ చేసిన ప్రయత్నాలూ బెడిసికొట్టాయి. సిట్టింగుల మార్పుతో తన ప్రభుత్వంపై అసంతృప్తిని తగ్గించుకోవాలన్న ప్రయత్నాలు బూమరాంగ్ అయ్యాయి. సిట్టింగులపై అసంతృప్తి కంటే జగన్ పాలనపైనే ప్రజలలో ఆసంతృప్తి, ఆగ్రహం ఉన్నాయని తేటతెల్లం చేస్తూ పార్టీలో అసమ్మతి భగ్గుమంది. ఇన్ని ఇబ్బందులలోనూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ వైనాట్ 175 అంటే బింకంగా విపక్ష కూటమిపై అనుచిత విమర్శలను ప్రోత్సహిస్తూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న జగన్ కు షర్మిల ఏపీ పాలిటిక్స్ లోకి ఎంట్రీ ఇవ్వడం మాత్రం నోరు పెకలని పరిస్థితిలోకి నెట్టివేసింది. సొంత సోదరి అని కూడా చూడకుండా వైసీపీ సమాజిక మాధ్యమంలో షర్మిల వ్యక్తిగత జీవితంపై కూడా ఇష్టారీతిన పోస్టులను ప్రోత్సహించిన జగన్ కు షర్మిల నేరుగా తనపైనే తలపడతానంటూ విసిరిన సవాల్ తో మైండ్ బ్లాక్ అయిపోయింది. ధైర్యం, స్థైర్యం సన్నగిల్లింది. సొంత అడ్డాలోనే అడుగుపెట్టడానికి బెదిరే పరిస్థితిలో జగన్ పడిపోయారు. గత ఎన్నికలలో జగనన్న విజయం కోసం శక్తికి మించి కష్టపడిన షర్మిల ఇప్పుడు ఆయనకు బద్ధ శత్రువుగా, పక్కలో బల్లెంగా మారింది. జగన్ ను ఉద్దేశించి నేరుగా, సూటిగా ఆమె చేస్తున్న విమర్శలు వైసీపీలో కాకపుట్టిస్తున్నాయి. కడప లోక్ సభ బరిలో షర్మిల దిగనున్నారన్న వార్తలు వైసీపీలో అంతంత మాత్రంగా ఉన్న గెలుపు ఆశలను ఆవిరి చేసేశాయి. అది చాలదన్నట్లు తాజాగా షర్మిల అధిష్ఠానం ఆదేశిస్తే జగన్ ప్రత్యర్థిగా పులివెందుల అసెంబ్లీ బరిలోనైనా నిలవడానికి రెడీ అన్న ప్రకటన జగన్ ను పూర్తిగా డీలా పడేలా చేసింది. వాస్తవానికి ఏపీ కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన నాటి నుంచీ షర్మిల తన అన్న, సీఎం జగన్ పై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. జగన్ ప్రభుత్వ అరాచకాలను ఎత్తి చూపుతూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా ఆమె పులివెందుల గడ్డపై జగన్ తో ఢీకొంటానని చేసిన ప్రకటనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందో లేదో చూడాలి. నిజానికి షర్మిల కడప లోక్ సభ బరిలో నిలిచినా, ఆ ప్రభావం పులివెందుల లో జగన్ విజయావకాశాలపై తీవ్రంగా ఉంటుందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అలాంటిది షర్మిల నేరుగా తన అన్నకు ప్రత్యర్థిగా పులివెందుల అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తే జగన్ పరిస్థితి అగమ్యగోచరంగా మారడం ఖాయమని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. పార్టీ అధినేతగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వైసీపీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయాల్సిన జగన్ పులివెందులకే పరిమితం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందనీ, అలా పరిమితమైనా గెలుపు అవకాశాలు మాత్రం అనుమానమేననీ స్థానికులు బాహాటంగానే చెబుతున్నారు.

## కవిత ను కలిసిన తల్లి శోభ..



న్యూఢిల్లీ,ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన ఈడీ గత ఆరు రోజులుగా సెల్ లో ఉంచుతోంది. ఢిల్లీ మద్యం కేసులో కవితను అరెస్ట్ చేసిన ఈడీ ఈనెల 23 వరకు కస్టడీలోనే ఉంచుతోంది. తరువాత కోర్టు ఎదుట హాజరు పరిచి విచారణ కొనసాగించనుంది. ఎమ్మెల్సీ కవితతో పాటు ఆమె సిబ్బందిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. ఆమె భర్తను కూడా విచారణకు రావాలని సూచించింది. దీంతో కేసులో అందరిని ఈడీ తనదైన శైలిలో విచారణ కొనసాగించనుంది. కవితను కలిసిన తల్లి కవితను తల్లి శోభ కలిసింది. ఆమె యోగ క్షేమాలను విచారించింది.

ధైర్యంగా ఉండాలని సూచించాంది. కోర్టు అనుమతుల ప్రకారం నిన్న 7 గంటల నుంచి 8 గంటల వరకు కవిత తల్లి కలిసి ఆమెతో మాట్లాడింది. తల్లితో పాటు సోదరుడు కేటీఆర్, రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్, సోదరి సౌమ్య కూడా కవితను కలిశారు. ఆందోళన పడవద్దని చెప్పింది. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించింది. తన పిల్లల క్షేమ సమాచారం తెలుసుకున్నారని సమాచారం. కేంద్రంపై గుర్రుగా కేసీఆర్ కూతురు కవిత అరెస్ట్ తో బీఆర్ఎస్ అధినేత, ఆమె తండ్రి కేసీఆర్ గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మెదక్ నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించి కేంద్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు గాను తగిన ఏర్పాట్లు చేసు కుంటున్నారని పార్టీ వర్గాల సమాచారం. అందుకే మెదక్ స్థానం ఇంకా ఎవరికి కేటాయించలేదనే వాదనలు కూడా రావడం గమనార్హం. బీఆర్ఎస్ వర్గాల్లో భయం? పార్లమెంట్ ఎన్నికలు సమీస్తున్న తరుణంలో కవిత కేసు ఎటు వెళ్తుందో తెలియడం లేదు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు తో బీఆర్ఎస్ వర్గాల్లో భయం పట్టుకుంది. సీఎంనే అరెస్టు చేయడంతో కవితకు శిక్ష ఖాయమనే వాదనలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఈక్రమంలో కేసీఆర్ ఆలోచన ఎలా ఉంటుందనే అనుమానాలు అందరిలో వస్తున్నాయి.

## ఎన్నికలంటే భయపడుతున్న బీజేపీ: ఢిల్లీ మంత్రి ఆతిశీ


న్యూఢిల్లీ: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్నికలంటే భయపడుతున్నదని ఢిల్లీ విద్యాశాఖ మంత్రి ఆతిశీఆరోపించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసును సీబీఐ, ఈడీ గత రెండేళ్లుగా దర్యాప్తు చేస్తున్నప్పటికీ అక్రమాలు జరిగాయడానికి ఒక్క ఆధారం కూడా సేకరించలేకపోయాయని చెప్పారు. ఎన్నికలు సమీపించడంతో కేజ్రీవాల్‌ను నేరుగా ఎదుర్కోలేక దర్యాప్తు సంస్థలతో అరెస్టు చేయించారని విమర్శించారు. మొదటిసారిగా అధికారంలో ఉన్న ఓ ముఖ్యమంత్రిని కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయించిందన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాత ఒక పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారని చెప్పారు. ఇది బీజేపీ రాజకీయ కుట్ర అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు.అరవింద్ కేజ్రీవాల్ లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకూడదని బీజేపీ కోరుకుంటున్నదని, అందుకే ఆయనను అరెస్టు చేశారని ఆరోపించారు. ఇది ఒక పార్టీని కిందిస్థాయి నుంచి దెబ్బతీయడం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో తాము ఇండియా కూటమితో కలిసి పనిచేస్తున్నామని వెల్లడించారు. అరవింద్ కేజ్రీవాల్‌కు కూటమి నాయకులు సంఘీభావం తెలిపారని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల కాలంలో ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశారని, ఓ పార్టీ బ్యాంకు ఖాతాలను సీజ్ చేశారని




ఆతిశీ అన్నారు. ఈడీని ఆయుధంగా చేసుకుని రాజకీయాలు చేయడం మానేయాలని బీజేపీకి సూచించారు. తమ పోరాటం వీధుల నుంచి న్యాయస్థానం వరకు సాగుతుందని స్పష్టం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని సుప్రీంకోర్టు పరిరక్షిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. కేజ్రీవాల్ భద్రతపై ఆమె ఆందోళన వ్యక్తంచేశారు.

## తెలుగుదేశం మూడో జాబితా..

అమరావతి,సుదీర్ఘ కసరత్తు తరువాత తెలుగుదేశం తరపున పోటీ చేసే అభ్యర్థుల మూడో జాబితాను విడుదల చేసింది. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు11 అసెంబ్లీ, 13 లోక్ సభ స్థానాలలో పోటీ చేసే పార్టీ అభ్యర్థులను ఖరారు చేస్తూ శుక్రవారం (మార్చి 23)మూడో జాబితాను విడుదల చేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ ఐదు అసెంబ్లీ, నాలుగు లోక్ సభ స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ జాబితాలో తెలుగుదేశం కొన్ని కీలక స్థానాల అభ్యర్థులను ఖరారు చేసింది. ఇప్పటి వరకూ పెండింగ్ లో ఉంచిన బోడె ప్రసాద్ కు తెలుగుదేశం అధినేత టికెట్ ఖరారు చేశారు. ఆయనకు పెనమలూరు స్థానాన్ని కేటాయించారు. అలాగే తొలి రెండు జాబితాలలోనూ పెండింగ్ లో పెట్టిన సర్వేపల్లి స్థానాన్ని సోమిరెడ్డి చంద్రశేఖరరెడ్డికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే మైలవరం అసెంబ్లీ నియోజవకర్గం విషయంలో కూడా కూడా ఊగిసలాటకు తావివ్వకుండా ఆ స్థానానికి వసంత కృష్ణ ప్రసాద్ ను అభ్యర్థిగా ప్రకటించారు. ఇక్కడ నుంచి మాజీ మంత్రి దేవినేని ఉమ గత ఎన్నికలలో పోటీ చేసిన సంగతి తెలిసిందే. అలాగే పలాస నియోజకవర్గం నుంచి గౌతు శిరీష, కాకినాడ సిటీ నియోజవవర్గం నుంచి వనమాడి వెంకటేశ్వరరావులకు అభ్యర్థులుగా ప్రకటించారు. ఇక నరసరావు పేట స్థానాన్ని చదలవాడ అరవింద్ బాబుకు కేటాయించారు. ఇక ఎంపీ సీట్ల విషయానికి వస్తే విశాఖపట్నం లోక్ సభ స్థానాన్ని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చిన్న అల్లుడు భరత్ కు కేటాయించారు. అలాగే విజయవాడ లోక్ సభ స్థానం నుంచి కేశినేని చిన్నిని అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే హిందుపూర్ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ పోటీ చేస్తుందని గట్టిగా వినిపించినప్పటికీ ఇక్కడ నుంచి తెలుగుదేశం అభ్యర్థగా బీకే పార్థ సారథిని



నిలబెడుతున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. ఇక ఏలూరు లోక్ సభ స్థానాన్ని యనమల రామకృష్ణుడు అల్లుడు పుట్టా మహేష్ యాదవ్ కు కేటాయించారు. గుంటూరు లోక్ సభ స్థానం నుంచి పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీకాకుళం లోక్ సభ స్థానం నుంచి కింజారపు రామ్మోహన్ నాయుడు తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీ చేస్తారు. అదే విధంగా నరసరావు పేట నుంచి వైసీపీకి రాజీనామా చేసిన వచ్చిన లావు శ్రీకృష్ణదేవరాయులు, నెల్లూరు నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నంద్యాల నుంచి బైరెడ్డి శబరిలు తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీ చేస్తారు. అమలాపురం లోక్ సభ స్థానం నుంచి దివంగత నేత జీఎంసీ బాలయోగి తనయుడు హరీష్ మాధుర్ ను చంద్రబాబు ఎంపిక చేశారు.

## సంపాదకీయం

**శనివారం 23-03-2024**

# గొంతెండుతోంది

రాష్ట్రం గొంతెండుతున్నది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఇటు తాగు, అటు సాగునీటికి కటకటే. నీటి కరువు జనాలకే కాదు భూములకునూ. రిజర్వాయర్లలో తగినంత నీరుందని సర్కారు చెబుతున్నా, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితులు తారుమారయ్యే ప్రమాదం లేకపోలేదు. నీటికోసమే రాష్ట్రం ఆవిర్భవించినా, గత పదేండ్లలో ఆ ఉద్యమ కృషి నీటి వనరుల అభివృద్ధిలో కనిపించలేదు. రూ. వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత కూడా కలగానే మిగలడం ఆందోళన కలిగించేదే. బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు,తాగునీటి ప్రాజెక్టులు నిర్మించా, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిణామాలు ఫలితాలు రాలేదని నిరూపిస్తున్నా యి. సాక్ష్యంగా నిలుస్తున్నాయి. 2014తో పోల్చుకుంటే, 2022-23 నాటికి భూగర్భజలాలు భారీగా పెరిగాయి నేది ప్రభుత్వం కామెంట్. దీన్ని ఎవరూ కాదనలేకపో యినా, 'తెలంగాణ డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్సెస్ కంప్యూటెడ్' అనే సంస్థ నివేదిక చెప్పింది. కాగా కొన్ని నెలల్లోనే పరిస్థితులు దిగజారాయి. దీనికి సరైన నీటి విధ నాలు అనుసరించకపోవడం, అమలు చేయకపోవడమే కారణం. సెప్టెంబరులో ఆశించిన మేరకు వానలు పడలేదు. దీంతో అది భూగర్భజలాలపై తీవ్ర ప్రభావమే చూపింది. ఇప్పటికే ఎద్దడికీ దారితీసింది. అలాగే వ్యవసాయ సాగును దెబ్బతీసింది. దానికితోడు కేసీఆర్ పెట్ ప్రాజెక్టు దాదాపు రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చోటుచేసుకున్న పగుళ్లు, సీట్ల మూలంగా నీటిని పూర్తిగా వదిలేయాల్సి వచ్చింది. దీంతో భూగర్భజలాలు మళ్లీ యధాస్థితికి చేరాయి. భగీరథ ప్రాజెక్టు మిషన్ 2045 నాటి ప్రజావసరాలకుగాను రూ.38 వేల కోట్లతో నిర్మించారు. ఎద్దును కొని పగ్గాన్ని మరిచినట్లు తెలంగాణలో నీటి పంపిణీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వైచిత్రి. లీకేజీలు, నిర్వహణ సమస్యలతో 44 డిగ్రీల ఎండలో సామాన్యులు రోడ్డెక్కించే దుస్థితి. తాగు, సాగునీటి రిజర్వాయర్లు నిండుకుంటున్న వేళ, సాధారణ ప్రజలకు హెచ్చరిక. భూగర్భజలాలు 39.782 టీఎంసీల నుంచి 27.508 టీఎంసీలకు తగ్గాయి. రాష్ట్రంలోని 12 ప్రధాన సాగునీటి రిజర్వాయర్లలో నీటి నిల్వలు 438 టీఎంసీల నుంచి 283.41 టీకాలకు అంటే 45 శాతం పడిపోయాయి. దీంతో యాసంగి సాగుపై ప్రభావం పడింది. 54 లక్షల ఎకరాలకుగాను 43 లక్షలు మాత్రమే సాగింది. సుమారు 11 లక్షల ఎకరాల్లో రైతులు సాగుచేయలేకపోయారు. ఇదీ వ్యవసాయ శాఖ లెక్క. అలాగే రాష్ట్రంలో కేవలం ఆరు జిల్లాలు మినహా మిగిలిన అన్ని చోట్లా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. నాగర్‌కర్నూల్, జోగులాంబ-గద్వాల జిల్లాల్లో మరీ తక్కువ. తెలంగాణలో పరిస్థితులు ఎంత కఠినంగా మారనున్నాయో కండ్లకు కడుతున్నది. సాంకేతిక, ఆర్థిక, పర్యావరణ కోణాల్లో ప్రాజెక్టులు నిర్మించాలనేది సాగునీటిరంగ నిపుణుల మాట. తొందరపాటు నిర్ణయాలతో ఆర్థిక, పర్యావరణ నష్టాలు జరుగుతున్నాయనేది వారి ఆవేదన. రాజకీయ, పర్యావరణ, ఆర్థిక, సామాజిక, సాంకేతికాంశాలను మిళితం చేసే నీటి (నదులు, వాగులు, చెరువులు, ప్రాజెక్టులు) నిర్వహణ వ్యవస్థ నిర్మాణంలో వినూత్న ఆలోచనలను ప్రేరేపించే సుపరిపాలన పద్ధతులు అవలంభించాలనేది సూచన. ప్రస్తుతం ఉన్న విధానం పాతదే. భూవినియోగం, విస్తీర్ణంలో ఖచ్చితమైన మార్పులు చోటుచేసుకోవడం. నీటికొరత పెరుగుతున్న దనదానికి ప్రస్తుత దుస్థితి, అధ్యయనాలే సాక్ష్యం. పర్యావరణ మార్పులను తట్టుకునే నీటివనరులను పెంపొందించాలి. ప్రస్తుత నీటి విధానాలను సమీక్షించి ముందుకు పోవాల్సిన అవసరాన్ని గుర్తించాలి. తాజా పరిస్థితులూ ఆ వాస్తవాలను సూచించింది. ఆ మేరకు కార్యాచరణ ఉండాలి. నీటిపారుదల ప్రాజెక్టుల్లో రైతుల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రణాళిక దశనుంచే అనుకున్న లక్ష్యాల సాధనకు అడుగులు పడాలి. అందుబాటులోకి వచ్చే నీరు, విద్యుత్ వినియో గం సరిపోయేలా తగిన పంటల విధానం రూపకల్పన రైతులతో విస్తృత సంప్రదింపులు తప్పనిసరి. వాతావరణంలో మార్పులతో పుడమి వేడి పెరుగుతున్న మాట ఎవరూ కాదనలేనిది. అప్పుడు సర్కారీ పెట్టుబడులు అర్థవంతంగా, ప్రయోజనకరంగా ఉండాలనేది ఆర్థికవేత్తల అభిప్రాయం. రోజురోజుకూ అధిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికల రచన జరగాలి. అమలూ పకడ్బందిగానే ఉండాలి. రాజకీయ అవినీతి, ఆశ్రితపక్ష పాతానికి ఆనవాలుగా నిలిచాయి నేడు కాళేశ్వరం ప్రాజెక్టు. గత ప్రభుత్వం రీడిజైనింగ్, పునరుద్ధరణ, సంస్కరణలు, అద్భుతాలు అంటూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టుల్లో అధ్యయనం, లోతైన పరిశీల న, పారదర్శకత, జవాబుదారీతనం లేకపోవడమే కాళేశ్వరం విఫలమవడానికి ప్రధాన కారణంగా నిపుణుడు విమర్శకుడు. గతకాలపు అనుభవాలను గుణపాఠాలు స్వీకరించి ముందడుగు వేయడం ప్రస్తుత రేవంత్ ప్రభుత్వం కర్తవ్యంగా భావించాలి.

# బిజెపికి దక్షిణాధిపత్యం సాధ్యమేనా?

న్యూఢిల్లీ,దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేస్తే తప్ప తాము కోరుకున్న 400 మార్కును దాటలేమని మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. ఇప్పుడేమో తెలంగాణలో 17 సీట్ల కోసం నానా తంటాలు పడుతున్నారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ ఎక్కువ కష్టపడు తున్నారు. దక్షిణాదిని ఈసారి గుప్పిట పెట్టుకోవాలని ఆయన పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేశారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా మొన్నటి అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్నీ చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే కర్నాటకలో ఎత్తులు,పొత్తులతో అధికారం చేజిక్కించుకున్నారు. కర్ణాటక విజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 2014లోనే ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో నాలుగు స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. బీజేపీకి, మోదీకి అదే అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. ఉత్తరాదిలో ఈసారి మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఆ సంఖ్యను మరింత పెంచుకోవడం కోసం దక్షిణాదిలో ప్రత్యేక ప్రయత్నం మొదలు పెట్టారని చెప్పాలి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు,సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. ఈ క్రమంలో అక్కడ పార్లమెంట్ సీట్లు అధికంగా వస్తాయని అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత మేలు కలిగే అవకావం ఉంది. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పోరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. తెలంగాణలో బలం పెంచుకోవడంతో పాటు ఆంధ్రాలో నాలుగు సీట్లు సంపాదించుకుంటే లక్ష్యం నెరవేరి నట్లే. నిజానికి తెలంగాణ బీజేపీకి ముందునుంచి అనుకూలంగానే ఉన్నా దానిని సక్రమంగా వినియోగించుకోవడంలో బిజెపి తప్పటడుగులు వేసింది. బీఆర్ఎస్‌లో కొందరిని, కాంగ్రెస్‌లో కూడా కొందరిని తమ వైపు తిప్పుకుని చక్రం తిప్పగల అవకాశం బీజేపీకి వస్తుంది. ఇకపోతే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేందప్రాలిత ప్రాంతాల్లో కలిపి మొదటి దశలో 42 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఎన్నికల పక్రియ ప్రారంభమైంది. తమిళనాడులో ఒకే దశలో ఎన్నికలు పూర్తి కానున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం తమిళనాడులోని 39 స్థానాలకు గాను డీఎంకే 24, కాంగ్రెస్ 8, సీపీఐ, సీపీఎం చెరో రెండు సీట్లు, వీసీకే, ఐయూఎంఎల్ ఒక్కో సీటు, అన్నాడీఎంకే ఒక్కో సీటు గెలుచుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో గౌరవప్రదమైన స్థాయిలో సీట్లు గెలవడంపై బీజేపీ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా తమిళనాడులోని 39 స్థానాల్లో మిత్రపక్షాలతో కలిసి పోటీ చేస్తుంది. ఈసారి కనీసం 5 నుంచి 10 స్థానాలు ఎన్డీయే కూటమి గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా మార్చేశారు అన్నామలై. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. దీంతో తమిళనాడులో బీజేపీ ఏ మేరకు ప్రభావం చూపిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# దక్షిణాదిపై కేంద్రం వివక్ష!



న్యూఢిల్లీ,దేశంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. సాధారణంగా ఎన్నికలంటేనే హైవోల్టేజ్. ఇప్పుడు ఎన్నికలు వేసవి కాలంలో జరుగుతున్నందున మరింత వేడి రాజుకోనున్నాయి. తిరిగి ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్న సర్వేలతో ఎన్‌డిఎ నేతలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. అయితే ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా' కూటమిని ఏర్పాటు చేసిన అధికారం వైపుగా తగినన్ని సీట్లు వస్తాయనడంలో అనుమానమేనని ఇప్పటిదాకా విడుదలైన సర్వేలు చెబుతున్నాయి. ప్రాథమికంగా బిజెపికి దక్షిణాది రాష్ట్రాల్లో తగిన ప్రాధాన్యత అని చెప్పాలి. అయితే నిన్నమొన్నటి వరకు బిజెపి కర్నాటక రాష్ట్రంలో అధికారం ఉంది. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రమనే చెప్పాలి. అయితే ఇక్కడి బిజెపికి ఆశించిన స్థానాలు లభించకపోయినా పార్టీ బలం గా పని చేస్తుందని చెప్పొచ్చు. ప్రస్తుత బిజెపిని ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పటికే రెండు దఫాలు పాలన సాగించింది. మూడోసారి హ్యాట్రిక్ సాధించేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది.మొదటి నుండీ ఎన్డీఏ ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని విమర్శలు వస్తున్నాయి. దక్షిణాది రాష్ట్రాల మధ్య ఆర్థిక సమాఖ్య ఏర్పాటు చేయాలని కూడా కర్ణాటక డిమాండ్ చేస్తోంది. పన్నుల ద్వారా మీకు రావాల్సిన వాటాలో తక్కువ నిధులు పంపిణీ గత కొద్ది రోజులుగా కేరళ, కర్నాటక రాష్ట్రాలు కేంద్రంపై ఆరోపణలు గుప్పిస్తున్నాయి. తమిళనాడు ప్రభుత్వం సుదీర్ఘ కాలంగా ఆరోపణ చేస్తుండగా, తాజాగా ఇతర దక్షిణాది రాష్ట్రాలు కూడా రాష్ట్రానికి మద్దతుగా నిలిచాయి. ఇదే సమయంలో దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సమాఖ్య ఏర్పాటుకు కర్ణాటక ప్రయత్నిస్తోంది. 2024 ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రం మధ్యతరహా ఆర్థిక బడ్జెట్ సమర్పించిన తర్వాత, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోదరుడు,కాంగ్రెస్ ఎంపీ డికె సురేశ్ మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలను ఇలా నిర్లక్ష్యం చేస్తే ప్రత్యేక దేశం డిమాండ్‌ను లేవనెత్తాల్సి వస్తుందని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలు భారీ చర్చకు దారి తీశాయి. అంతేకాదు నిధుల పంపిణీలో కర్నాటకను నిర్లక్ష్యంగా ఆరోపిస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఫిబ్రవరి 7న ఢిల్లీలో నిరసన కార్యక్రమం కూడా చేశారు. ఆ ప్రతిపక్షాలను కూడా ఆహ్వానించారు. తమిళనాడులోని డిఎంకె కూడా ఈ నిరసనలో పాల్గొనింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఇదే రకమైన ప్రకటన చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల పంపకానికి సంబంధించి గత కొన్నేళ్లుగా చర్చలు జరుగుతున్నాయి. రాష్ట్రాల నుంచి సేకరించిన నిధులు కేంద్ర ప్రభుత్వానికి వెళ్ళిన తర్వాత తిరిగి ఆయా రాష్ట్రాలకు పంపిణీ అవుతాయి. ఈ నిధుల కేటాయింపు వివిధ ప్రమాణాల ఆధారంగా జరుగుతున్నది. ఆర్టికల్ 280 ప్రకారం ఈ నిధుల కేటాయింపు ఎలా చేయాలో నిర్ణయించడానికి ప్రతి ఐదేళ్లకు ఒక ఫైనాన్స్ కమీషన్ ఏర్పాటు చేస్తారు. ఈ ఫైనాన్స్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు పంచుకుంటాయి. ప్రస్తుత 15వ ఆర్థిక సంఘం సిఫార్సులు (2021-2026) అమలులో ఉన్నాయి.అయితే 13వ ఆర్థిక సంఘం ఉన్నంత వరకు ఆదాయంలో 32% మాత్రమే రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది. అయితే 14వ ఆర్థిక సంఘం ఈ ఆసక్తిని మార్చింది. రాష్ట్రాలకు కేటాయింపు నిధులను 32 నుంచి 42 శాతం పెంచింది. ప్రతి రాష్ట్రం ఈ 42 శాతం నిధులను ఎలా పంచుకోవాలో 14వ ఫైనాన్స్ కమీషన్ నిర్ణయిస్తుంది. ఈ ఆరు అంశాలను దృష్టిలో పెట్టుకొని సమర్పించుకుంటారు. అందులో రాష్ట్రాల విస్తీర్ణం (15%), రాష్ట్రాల జనాభా (15%), అత్యల్ప తలసరి ఆదాయం (45%), తాత్కాలిక, పర్యావరణం (10%), పన్ను వసూలులో రాష్ట్రాల సామర్థ్యం (2.5%) ఉన్న రాష్ట్రానికి అదనపు నిధులు, జనాభా నియంత్రణలో రాష్ట్రాల పని తీరు (12.5%) ఉన్నాయి.70వ దశకం మధ్యలో భారత దేశం తన జనాభా పెరుగుదలను నియంత్రించే ప్రయత్నాలను ముమ్మరం చేయడం ప్రారంభించింది.తొలి జాతీయ జనాభా 1976లో రూపొందించారు. దీని తర్వాత ఒక్కో రాష్ట్రం ఒక్కో స్థాయిలో జనాభా నియంత్రణను ప్రారంభించింది. కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు తగ్గడం మెదలైంది.కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో అలా జరగలేదు. జనాభా వేగంగా పెరగడం కొనసాగుతోంది. ఆ విధంగా 1976 తర్వాత ఏర్పాటైన ఫైనాన్స్ కమీషన్లు 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా ఉపయోగించాయి. 14వ ఆర్థిక సంఘం వరకు ఇదే పద్ధతి ఉంది. కానీ, 15వ ఆర్థిక సంఘం తాజా జనాభా లెక్కలను ఉపయోగించాలని సూచించింది. దీనితో 2011 జనాభా లెక్కలను తీసుకోవడం జరిగింది.'కేంద్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం వచ్చే రాష్ట్రాలు దక్షిణ భారత రాష్ట్రాలు. కానీ వాటిని ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగిస్తున్నారు' అని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గతంలో ప్రకటించారు.15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన సిఫార్సులు దక్షిణాది రాష్ట్రాలకు షాక్ ఇచ్చాయి. జనాభాలో మెరుగైన పనితీరు కనబరిచిన రాష్ట్రాలకు అదనపు పాయింట్లు లభిస్తాయి, ప్రారంభ సంవత్సరంలో 1976కి బదులు 2011కి నిధులు వచ్చాయి. దీని ఫలితంగా 1970, 80లలో జనాభాను భారీగా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు ఆశించిన ప్రయోజనం లేదు. అనంతరం మీడియాలో దీనికి సంబంధించిన చర్చలు, కథనాలు వచ్చాయి. కానీ రాజకీయంగా ముందుకు కదల్లేదు. అయితే పన్నుల వసూళ్లు పంచివ్వడంలో దక్షిణాది రాష్ట్రాలను నిర్లక్ష్యం చేస్తున్నారనే వాదన గత కొద్ది కాలంగా మళ్లీ మొదలైంది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం తమిళనాడుకు కేంద్ర ప్రభుత్వం రూ. 2,12,680 కోట్లు కేటాయించారు. రూ. 1,92,514 కోట్లు కర్ణాటక రాష్ట్రానికి పంపిణీ అయ్యింది. రూ. 2,34,013 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు.గుజరాత్‌కు రూ. 1,84,154 కోట్లు పంపిణీ చేశారు. అయితే ఉత్తరప్రదేశ్‌కు రూ. 8,55,000 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రూ. 3,82,010 కోట్లు, బీహార్‌కు రూ. 4,78,751 కోట్లు పంపిణీ చేయడంతో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రానికి చిన్నచూపు ఉందనేది ఈ లెక్కలతో తేలిపోయింది. ఈ వాదనను బిజెపి తమిళనాడు ఉపాధ్యక్షుడు నారాయణన్ తిరుపతి వ్యతిరేకిస్తున్నారు. కర్నాటక, తమిళనాడు మొదలైనవి అధిక ఉత్పత్తి కలిగిన రాష్ట్రాలు. అందువల్ల అక్కడ పన్ను ఆదాయం ఎక్కువగా ఉంటుంది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల నివాసితులు ఈ రాష్ట్రాల్లోని ఉత్పత్తులను కొని పన్నులు చెల్లిస్తారు.

# చెన్నై సౌత్ నుంచి తమిళిసై పోటీ

చెన్నై,లోక్‌సభ ఎన్నికల కోసం తమిళనాడులో తొమ్మిది మంది అభ్యర్థులతో కూడిన మూడో జాబితాను బీజేపీ గురువారం విడుదల చేసింది. తమిళనాడు బీజేపీ చీఫ్ కె.అన్నామలై కోయంబత్తూరు నుంచి, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ చెన్నై (సౌత్), కేంద్రమంత్రి ఎల్.మురుగన్ నీలగిరి నుంచి, నైనార్ నాగేంద్రన్ తిరునల్వేలి నుంచి పోటీ చేయనున్నారు. ఈ జాబితాలో రాధాకృష్ణన్, టీఆర్ పరివేందర్, నరసింహన్, ఏసీ షణ్ముగం కూడా ఉన్నారు. ఇక రాధాకృష్ణన్ కన్యాకుమారి నుంచి, నాగేంద్రన్ తూత్తుకుడి నుంచి, టీఆర్ పరివేందర్ పెరంబళూర్ నుంచి, కృష్ణగిరి నుంచి సి. నరసింహన్ పోటీ చేయనున్నారు. వెల్లూరు బరిలో ఏసీ షణ్ముగం ఉన్నారు. ఇటీవలే తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్ పదవికి రాజీనామా చేసిన అనంతరం తమిళిసై సౌందర రాజన్ సొంత గూటికి చేరుకున్నారు. ముందుగా అనుకున్నట్లే చెన్నై సౌత్ నుంచి ఆమె లోక్ సభ ఎన్నికల బరిలో ఉండనున్నారు.

# రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపులు

హైదరాబాద్,రజాకార్ సినిమా నిర్మాతకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీనిపై ఆయన పోలీసులతో పాటుగా కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కేంద్రం నిఘా వర్గాల ద్వారా దర్యాప్తు జరిపి ఆయనకు భద్రతను కల్పిస్తున్నట్లు వెల్లడించింది. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ప్రస్తుతం థియేటర్స్ లో సందడి చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలకు ముందే సంచలనంగా మారిన సినిమా రజాకార్. ఈ చిత్రం మార్చి 15న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను బేజీపీ నేత, సినిమా నిర్మాత గూడురు నారాయణ రెడ్డి నిర్మించారు.అయితే ఈ చిత్రాన్ని నిలుపుదలచేయాలని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిర్మాత నారాయణ రెడ్డికి బెదిరింపు కాల్స్ చేశారు. తనకు దాదాపు 1,100 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయన కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేశారు. నారాయణ రెడ్డి ఫిర్యాదుపై వెంటనే కేంద్రం స్పందించింది. ఆయనకు 1o1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. నిఘా వర్గాల ద్వారా తమకు అందిన సమాచారం మేరకు నారాయణ రెడ్డికి 1o1 సీఆర్పీఎఫ్ భద్రతను కల్పిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో దర్శకుడు యాటా సత్యనారాయణ రజాకార్ చిత్రాన్ని తెరకెక్కించారు. నిజాం కాలంలో హైదరాబాద్ లో జరిగిన దారుణ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు తెరకెక్కించాడు.ఈ సినిమాలో ప్రముఖ యాంకర్ అనసూయ భరద్వాజ్ కీలక పాత్రలో పోషించారు. ఈమెతో పాటుగా బాబీ సింహా, వేదిక, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే, అనుష్యా త్రిపాఠి కీలక పాత్రలు పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా కొన్ని కారణాల దృష్ట్యా విడుదల కాలేకపోయింది. దీంతో ఈ సినిమాను మార్చి 15న ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ సినిమా విడుదలకు ముందే దీన్ని విడుదల ఆపాలని కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు.

# చిచ్చురేపుతున్న పొత్తులు

అమరావతి,ఎపిలో పొత్తులు టిడిపిలో చిచ్చు రేపుతున్నాయి. తమ సీట్లను కోల్పోయిన ప్రాంతాల్లోని నేతలంతా అధిష్టానంపై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. టిడిపి,జనసేన, బిజెపిల పొత్తు కారణంగా పలుచోట్ల టిడిపి సీట్లు కోల్పోయింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో టిడిపి నేతలు తిరుగుబాటుకు సైతం వెనకాడడం లేదు. పొత్తుల్లో భాగంగా టీడీపీ144 సీట్లలో జనసేన 21 సీట్లలో బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో అప్పటి వరకు అక్కడ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న నేతలకు సీటుపోటు తప్పలేదు. మరికొందరికి ప్రజాబలం లేనట్టు సర్వేల్లో వచ్చిందని పార్టీ అధినాయకత్వం వేరే నేతకు సీటు ఇచ్చింది. సీటు తమకే వస్తుందని ఆశలు పెట్టుకున్న వారు ఇప్పుడు ఉగ్రరూపం చూపిస్తు న్నారు. మొన్నటి వరకు ఈ పరిస్థితి వైసీపీలో కనిపించేది... అక్కడ కాకా చల్లారింది. కేసులు ఎదురొడ్డి అధికా పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కష్టపడి పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తే పోటీకి అన్ని సర్దుకున్న టైంలో వేరే వ్యక్తి వచ్చి టికెట్ కొట్టేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు నేతలు. ఇది నమ్మద్రోహమని ఆరోపిస్తున్నారు. సైలెంట్‌గా ఉండిపోతే వీక్ అయిపోతామని గ్రహించి ఆందోళనకు పూనుకుంటున్నారు. ఇలా అసంతృప్తితో రగిలిపోతున్న నియోజకవర్గాల్లో మొదటిది పిఠాపురం నియోజకవర్గం. ఇక్కడ పొత్తుల్లో భాగంగా ఇక్కడ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్నారు. ఇప్పటి వరకు సీటు తనకే వస్తుందని టీడీపీ నేత ఎస్‌వీఎస్ఎన్ వర్మ పనిచేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. మారిన రాజకీయ సమీకరణాలతో ఆ స్థానం పవన్ పోటీ చేస్తున్నారు. పిఠాపురంలో పవన్ పోటీ చేస్తారని మొదటి నుంచి ప్రచారం నడుస్తోంది. మొదట్లో పవన్ పోటీ చేస్తే తాను దగ్గరుండి గెలిపిస్తానంటూ చెప్పుకొచ్చిన వర్మ చివర్లో ప్లేట్ ఫిరాయించారు. తనకే సీటు ఇవ్వాలని తనకి కాకుండా ఎవరు పోటీ చేసినా ఊరుకునేది లేదన్నారు. ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానంటూ ప్రకటించారు. ప్రతినబూనారు. ఈ మధ్య లోకల్ ఫ్లేవర్‌ని కూడా తీసుకొచ్చారు వర్మ. లోకల్‌గా ఉన్న వ్యక్తే ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తారని స్థానికుడికే టికెట్ ఇవ్వాలంటూ తన అనుచరులతో ఫ్లెక్సీలు పెట్టించాడు. ఎన్ని రకాలుగా ఒత్తిళ్లు పెంచినా పిఠాపురం టికెట్ జనసేనకు ఇచ్చేశారు చంద్రబాబు. దీంతో వర్మ, ఆయన అనుచరుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. టీడీపీ ఫ్లెక్సీలు తగుల బెట్టారు. భవిష్యత్ కార్యచరణపై వర్మ తన అనుచరులతో సమావేశం కానున్నారు. స్వతంత్రంగా పోటీ చేయడమా లేకుంటే వేరే ఆలోచన చేయడమా అనేది తేల్చనున్నారు. 2014లో కూడా ఆయనకు టీడీపీ టికెట్ ఇవ్వలేదు. అప్పుడు కూడా పీవీ విశ్వం అనే నేతలు టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసిన వర్మ 47వేల పైచిలుకు ఓట్ల తేడాతో విజయం సాధించారు. తర్వాత టీడీపీలో చేరిపోయారు. 2019లో వర్మ టీడీప టికెట్‌పై పోటీ చేసి ఓడిపోయారు. అక్కడ జనసేన తరఫున పోటీ చేసిన శేషకుమారి ఓట్లు చీల్చడంతో వర్మకు ఓటమి తప్పలేదు. మరో టీడీపీ లీడర్ జవహర్ కూడా ఆగ్రహం మీద ఉన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు టికెట్‌పై జవహర్ ఆశలు పెట్టుకున్నారు. అయితే సర్వేలో ఆయనకు వ్యతిరేకంగా ప్రజలు ఉన్నారన్న కారణంతో అక్కడ టికెట్‌ను ముప్పిడి వెంకటేశ్వరరావుకు కేటాయించారు. దీంతో ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తాను కృషి చేశానని తనకే టికెట్ కేటాయించాలని పట్టుబడుతున్నారు. తనకు టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా బరిలో ఉంటానంటూ చెబుతున్నారు. అలాగే పెనమలూరు టికెట్ రగడ టీడీపీకి తలనొప్పిగా మారింది. ఇక్కడ టీడీపీ చేసిన సర్వేల్లో మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్‌తోపాటు దేవినేని ఉమామహేశ్వరరావు పేరు ప్రస్తావనకు వచ్చింది. దీంతో బోడే ప్రసాద్ వర్గీయులు స్థానికత కార్డును బయటకు తీశారు.

# ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకం

## 23మంది వలంటీర్లపై వేటు

రాజమహేంద్రవరం,తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పరిధిలో 23 మంది వాలంటీర్లను సస్పెండ్ చేశారు. వైకాపాకు అనుకూలంగా పని చేస్తున్నారని ఇటీవల వారిపై తెదేపా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వాలంటీర్లను సస్పెండ్ చేస్తూ రిటర్నింగ్ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించకుండా వైకాపా నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న 45 మంది వాలంటీర్లను అధికారులు బుధవారం విధుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. వాలంటీర్లు ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండాలని ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## ప్రణీత్ రావు కేసులో మలుపులు

హైదరాబాద్,గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. 2018 నుంచే అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. ఇజ్రాయెల్ నుంచి అత్యాధునిక ఉపకరణాలు ఖరీదు చేయగా, రామ్ గోపాల్ కన్సల్టెంట్, అడ్వైజర్‌గా వ్యవహరించారు. ఆదిలాబాద్ ఘర్షణ సమయంలో అక్కడ వినియోగించినట్లు గుర్తించారు. ప్రణీత్‌రావు కేసులో మరో నలుగురికి నోటీసులు జారీ చేశారు.కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ఈ ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు సమాచారం. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఇదిలా ఉంటే.. ఎస్ఐబీలో ఉన్న ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. అందులో భాగంగానే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని ప్రభాకర్ బలమైన ఆరోపణ కూడా ఒకటి ఉండటం గమనార్హం.

## బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్

విశాఖపట్టణం, బ్రెజిల్ నుంచి విశాఖ సీ పోర్టుకు వచ్చిన ఓ భారీ నౌకలో ఉన్న సరుకును చూసి సీబీఐ అధికారులకు మైండ్ బ్లాంక్ అయింది. ఏకంగా పాతిక వేల కేజీల డ్రగ్స్‌ను దేశంలోకి డంప్ చేసేందుకు ప్రయత్నించారు. ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటి సారి. అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ ముఠాల్ని పట్టుకోవడానికి.. ఈ రాకెట్ ను చేధించడానికి ఆపరేషన్ గరుడ ను సీబీఐ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నిఘా పెట్టినప్పుడు విశాఖ పోర్టుకు పెద్ద ఎత్తున డ్రగ్స్ పంపిస్తున్నట్లుగా సమాచారం తెలిసింది. దీంతో నిఘా పెట్టిన సీబీఐ అధికారులు షిప్ వైజాగ్ పోర్టుకు రాగానే పట్టుకున్నారు. డ్రగ్స్ కంటెయినర్‌ను బ్రెజిల్ లోని శాంటోస్ పోర్టులో బుక్ చేసుకున్నారు. విశాఖ పట్నంలో డెలివరీ ఇచ్చేలా ఈ బుకింగ్ జరిగింది. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కంపెనీ ఈ కన్‌సైన్ మెంట్ అందుకోవాల్సి ఉంది. బీర్‌ను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రకాల గింజలను ఎగుమతి చేసినట్లుగా పత్రాలు సృష్టించారు. ఒక్కో బ్యాగులో ఇరవై ఐదు కేజీల చొప్పున మొత్తం వెయ్యి బ్యాగుల్లో ఇరవై ఐదు వేల కేజీల సరుకును పంపినట్లుగా పత్రాల్లో ఉంది. నార్కోటిక్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు.. ఈ సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో బీరు తయారు చేసే గింజలతో పాటు పెద్ద ఎత్తున ఇతర డ్రగ్స్ పదార్ధాలును కూడా సరఫరా చేసినట్లుగా గుర్తించారు. మొత్తం కన్ సైన్ మెంట్ ను సీబీఐ అధికారులు సీజన్ చేశారు. కేసు నమోదు చేశారు. సరుకును తెప్పించుకున్న వారిపైనా.. ఈ స్మగ్లింగ్ లో భాగం అయి గుర్తు తెలియని వ్యక్తులపైనా కేసులు పెట్టారు. ఈ ఆపరేషన్ గరుడ ద్వారా అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌ను ..ముఖ్యంగా పోర్టుల ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తున్న వారిని పట్టుకున్నట్లుగా సీబీఐ చెబుతోంది. ఇతర పదార్థాలతో కలిసి ఎవరికీ అనుమానం రాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తూ.. ఈ అంతర్జాతీయ ముఠా ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తోంది. ఇంటర్ పోల్ అందించిన సమాచారంతో సీబీఐ.. ఇలాంటి తఆపరేషన్లను తరచూ నిర్వహిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఇలాంటి ముఠాల ఆట కట్టించడానికి ఎప్పుడూ ప్రత్నిస్తోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విశాఖ పోర్టులో గతంలో డ్రగ్స్ ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ లభించలేదు. మొదటి సారి దొరికాయా లేకపోతే.. ఇంతకు ముంద విశాఖ పోర్టు ద్వారా సిటీలోకి ఏమైనా డ్రగ్స్ వచ్చేశాయా అన్నదానిపై వివరాలు బయటకు రావాల్సి ఉంది. ఇప్పటికే గంజాయి .. విశాఖ మన్యం ప్రాంతం నుంచి దేశవ్యాప్తంగా సరఫరా అవుతోందన్న విమర్శలు ఎదుర్కొంటోంది. ఇప్పుడు ఏకంగా బ్రెజిల్ నుంచి వేల కిలోల డ్రగ్స్ నేరుగా విశాఖకే దిగుమతి కావడం.. సంచలనం అవుతోంది.

## యూపీకి గుడ్ బై?

న్యూఢిల్లీ, యూపీకి గాంధీ ఫ్యామిలీ గుడ్ బై చెప్పినట్లే కనిపిస్తోంది. రాజకీయ కంచుకోటగా ఉన్న అమేథీ, రాయబరేలీ నుంచే ఇన్నాళ్లు గెలుస్తూ వచ్చింది గాంధీ ఫ్యామిలీ. 2019 వరకు అమేథీ, రాయబరేలీ నెహ్రూ, గాంధీ కుటుంబాలకు కంచుకోటలుగా ఉండేవి. 2019లో తొలిసారి ఆ రెండు సీట్లలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ ఎన్నికల్లో అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓటమి పాలవగా, రాయ్‌బరేలీ నుంచి సోనియా గాంధీ అతికష్టం మీద గట్టెక్కారు.రాహుల్ గాంధీ అమేథీ నుంచి ఓడినా.. లక్కీగా కేరళలోని వాయనాడ్ నుంచి గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఇక కేరళానే తన రాజకీయ క్షేత్రంగా మార్చుకున్నారు రాహుల్ గాంధీ. ఈసారి ఆయన వాయనాడ్ నుంచే పోటీ చేస్తున్నారు. రెండోసీటులో పోటీపై రాహుల్ ఆసక్తిగా లేనట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా పనిచేసిన సోనియా గాంధీ ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరమై రాజ్యసభ సభ్యురాలుగా మారారు. అటువంటి పరిస్థితిలో ప్రియాంక గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తారని, అలాగే రాహుల్ గాంధీ తన పాత సీటు అమేథీ నుంచి కూడా బరిలోకి దిగుతారని ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఇద్దరూ యూపీ నుంచి పోటీ చేయడానికి నిరాకరించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. యూపీ నుంచి గాంధీ కుటుంబసభ్యులెవరూ పోటీ చేయడం లేదని స్పష్టమైంది.గాంధీ కుటుంబానికి దూరమైన అమేథీ, రాయ్ బరేలీ స్థానాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అసలు ఇంతకు గాంధీ కుటుంబం యూపీ నుంచి వేరే రాష్ట్రానికి వెళ్లడానికి కారణమేంటన్న దానిపై చాలా ఊహాగానాలు ఉన్నాయి. యూపీలో బీజేపీ అంతకంతకు బలపడుతోంది. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. గత లోక్‌సభ ఎన్నికల్లోనూ యూపీలో బీజేపీ గట్టి పట్టే సాధించింది. పైగా అమేథీ, రాయబరేలీపై ప్రత్యేక దృష్టి పెట్టి.. రాహుల్, సోనియాను ఓడించాలని పనిచేసింది బీజేపీ.



న్యూఢిల్లీ : రాబోయే సార్వత్రిక ఎన్నికలు భారత ప్రజాస్వామ్యానికి ఎంతో కీలకమైనవని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. దేశ లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని కాపాడుకుంటామా లేదా అనే విషయాన్ని ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా ప్రజాస్వామ్య మూల స్తంభాలపై దాడి జరుగుతూనే ఉందని పీటీఐ వార్తాసంస్థకు బుధవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి. ప్రతిపక్ష ఇండియా వేదికకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తోందని ఏచూరి అన్నారు. అయితేలోని అన్ని పార్టీలూ తమ స్థాయి కూటమికి తగిన విధంగా కృషి చేయడానికి, అంతా దాని పైనే ఉన్నదని చెప్పారు. ఇవి దేశ మనుగడకు సంబంధించిన ఎన్నికలని కలిగి ఉంటాయి. 'మనం మన లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని కాపాడుకుంటామా లేదా అనే విషయాన్ని ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయి. ఎందుకంటే గత పది సంవత్సరాల్లో అనేక తీవ్రమైన ఉల్లంఘనలు జరిగాయి. దీనిని రాజ్యాంగ విలువల పైన, రాజ్యాంగ మూల స్తంభం పైన జరిగిన దాడి రాజ్యాంగ విలువల పైన నేను భావిస్తున్నాను. లౌకిక ప్రజాస్వామ్యం అనేది ఓ మూల స్తంభం. ఆర్థిక సార్వభౌమత్వం, సామాజిక న్యాయం, ఫెడరలిజం అనేవి ఇతర స్తంభాలు' అని వివరించారు.

ప్రజా హక్కుల పరిరక్షణే కూటమి లక్ష్యం'

మనం మన భారత రిపబ్లిక్ లౌకిక ప్రజాస్వామ్య స్వభావాన్ని కాపాడుకోగలమా లేక అది మరింతగా హరించుకుపోవడాన్ని అనుమతిస్తామా? ప్రస్తుత పరిస్థితుల్లో ఇవే ముఖ్యమైన అంశాలు' అని ఏచూరి చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికే ఇండియా కూటమి ఏర్పడిందని ఆయన చెప్పారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ప్రజల్లో లోతైన పునాదులు ఉన్నాయని అన్నారు. 'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల మానవపౌర హక్కులను పరిరక్షించి, వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఆ ఉద్దేశంతోనే ఇండియా కూటమి ఏర్పడింది. ప్రజల హక్కులకు రాజ్యాంగం గ్యారంటీ ఇస్తోంది. అత్యంత ముఖ్యమైన విషయాలేమంటే రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు. న్యాయం పొందే హక్కు, వీటికి కూటమి భాగస్వామ్య పక్షాలు కట్టబడి ఉన్నాయి' అని వివరించారు.

విలువలే ప్రధానం

ఇండియా వేదికలో 40 ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. గత సంవత్సరం జూన్ 18న పాట్నాలో జరిగిన ప్రతిపక్ష పార్టీల సమావేశంలో కూటమి ఆవిర్భవించింది. అయితే ఆ తర్వాత బీహార్‌లో జేడీయూ, ఉత్తరప్రదేశ్‌లో ఆర్‌ఎల్‌డీ పార్టీలు కూటమి నుండి నిష్క్రమించాయి. సీట్ల సర్దుబాటులో జాప్యం కారణంగా కూటమికి ఎదురు దెబ్బలు తగిలాయి. ఏచూరి ప్రతికూల సీట్ల సర్దుబాటుపై సానుకూల చర్చలు జరుగుతున్నాయని, అవి త్వరలోనే ముగుస్తాయని చెప్పారు. 'ఎన్నికల రాజకీయాలు, సీట్ల సర్దుబాట్లు, పొత్తులు అనేవి సంఖ్యలకు సంబంధించిన లెక్కలు కావు. అవి రాజకీయాలు. రెండు రెండు కలిస్తే నాలుగు కావడం, వాటిని తీసేయడం కాదు. కాబట్టి ఎవరు వెళుతున్నారు, ఎవరు వస్తున్నారన్నది ప్రశ్న కాదు. ఏలపై విలువ ఎవరు చేరుతున్నారన్నదే ఇక్కడ ప్రధానం' అని.

వినాశకర ఆర్థిక విధానాలే కారణం'

మీరు ఎన్నికలను ఓ వ్యాపారంగానే భావిస్తే ఫిరాయింపులో లేదా అలాంటివేవో జరుగుతాయి. అది వేరే విషయం. కానీ అవి రాజకీయాలు కావు' అని ఏచూరి చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల ముందున్న సమస్యలను ఆయన ప్రస్తావిస్తూ జీవనోపాధే ఇప్పుడు ప్రధాన విషయంగా ఉన్నదని అన్నారు. 'ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న ప్రధాన సమస్య వారి జీవన ప్రమాణాలు. గత పది సంవత్సరాల కాలంలో ఉపాధి స్థాయిల్లో మెరుగుదల లేదని చెబుతున్నాయి. ఆర్థిక విధానాలే ఈ వినాశనానికి కారణం. ఆర్థిక వ్యవస్థనే కాదు... ప్రజల జీవితాలను కూడా ఇవి ధ్వంసం చేశాయి. ఉపాధి ప్రజల ముందు కూడా ప్రధాన సమస్యగా ఉంది. మతపరమైన ఏకీకరణ విద్వేషాల వ్యాప్తి, విషపూరిత ప్రచారం ద్వారా ప్రజలను ప్రభావితం చేసేలా బీజేపీ ప్రయత్నిస్తోంది' అని. అయితే ఈ ప్రయత్నాలు ఫలించబోవని ఆయన అన్నారు.

నిరాశ దేనికో...?'

బీజేపీలో నిరాశానిస్పృహలు ఎందుకు? రాష్ట్రాలలో పార్టీలను చీలుస్తున్నారు. ఈడీ, సీబీఐ, కొన్ని సంస్థలను పెద్ద ఎత్తున దుర్వినియోగం చేస్తున్నారు. 370 లేదా 400 స్థానాలకు ఎక్కువగా గెలుచుకుంటామని ధీమాగా ఉన్న వారు ఎందుకింత నిరాశ పడుతున్నారు? ప్రతిపక్షం బలంగా ఉన్న ప్రతి రాష్ట్రంలోనూ వాటిని చీల్చే పనిలో ఎందుకు ఉన్నారు? వారిని బెదిరిస్తున్నారు. భయపెడుతున్నారు. తమ పార్టీలోకి వచ్చేలా చేస్తున్నారు' అని ఏచూరి చల్లారు. ప్రతిపక్ష నేతలు తమ పార్టీలోకి రాగానే వారిపై ఉన్న కేసులన్నీ అటకెక్కాక ఆయన వ్యంగ్యోక్తులు విసిరారు. పార్టీలో చేరని వారిని%ో%అంటే వారి ఒత్తిడికి తలగ్గని వారిని జైలుకు పంపుతారని అన్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికల ప్రధానం

370 స్థానాలు గెలుచుకోవాలన్న బీజేపీ లక్ష్యం గురించి ప్రశ్నించగా ఎన్నికలు ఎంత స్వేచ్ఛగా, నిస్సందేహంగా జరుగుతాయన్న విషయంపై అది అంచనా వేస్తున్నట్లు ఏచూరి తెలిపారు. 'ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతాయా లేదా అంటే దానిపై ఆధారపడి ఉంటుంది. ఎన్నికల బాండ్లు, పీఎం కేర్స్%ో%ఇలా అన్నింటి నుండి వారికి కోట్లాది రూపాయలు వచ్చాయి. ప్రపంచంలోనే ఇవి అత్యంత ఖరీదైన ఎన్నికలు కాబోతున్నాయి. ఈవీఎంలపై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. వీవీపాట్లు, ఈవీఎంలపై సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ఎన్నికల కమిషన్‌ను కలవాలని మా పార్టీ ప్రతినిధి బృందం భావించింది. అయితే విచారకరమైన విషయమేమంటే ఎన్నికల కమిషన్ మా అభ్యర్థనను అంగీకరించలేదు. ఇక్కడ అన్నీ ప్రశ్నలే. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగడమంటే అందరికీ సమానావకాశాలు లభించడం. అయితే ఇక్కడ అలా లేదు. ఇవాళ కూడా ప్రభుత్వ విమానాలను దుర్వినియోగం చేస్తున్నారు. రాజకీయ సభలకు ప్రధానిని, ఇతర నాయకులను కెళ్లడానికి సాయుధ బలగాలను తీసిన హెలికాప్టర్లు వాడుతున్నారు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇన్ని జరుగుతున్నా ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఎన్నికల కమిషన్ భావించడం లేదని ఏచూరి ప్రదర్శించారు. ఎన్నికల కమీషన్ ఎంత స్వేచ్ఛగా, ఎంత నిస్సందేహంగా ఎన్నికలు నిర్వహిస్తుందన్న విషయంపైనే అంతా ఆధారపడి ఉందని అన్నారు. అప్పుడు బీజేపీ ప్రచారం అందుకు భిన్నంగా ఎన్నికల ఫలితాలు వస్తాయన్నారు.

## ప్రధాని అ'సామాన్యుడు' అరవింద్.. మోదీకి కొరకరాని కొయ్యగా కేజ్రీవాల్



న్యూఢిల్లీ: దేశ రాజకీయాల్లో అ'సామాన్యుడు' అరవింద్ కేజ్రీవాల్. ఐఆర్ఎస్ అధికారిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి.. అన్నాహజారేతో కలిసి అవినీతిపై పోరాటం సాగించి.. ఆమ్‌ఆద్మీపార్టీ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించి.. రాజకీయాల్లోకి వచ్చి ఢిల్లీకి ముఖ్యమంత్రి కేజ్రీవాల్. కేంద్రంతో ఢీ అంటే ఢీ అంటూ క్రమంగా తన పార్టీని ఇతర చిత్రాలకు విస్తరింప చేశారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి తొలిదశ పోలింగ్‌కు నోటిఫికేషన్ వెలువడిన తరుణంలో కేజ్రీవాల్ అరెస్ట్ కావటం సంచలనంగా మారింది. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ ప్రస్థానంపై ప్రత్యేక కథనం.సుమారు పదేండ్లుగా దేశంలో ఎదురులేని ప్రధాని నరేంద్రమోదీకి కేజ్రీవాల్ కొరకరాని కొయ్యగా మారారు. ఎక్కడైనా ఓకే కానీ.. ఢిల్లీలో మాత్రం కాదంటూ మోదీకి సవాల్ విసిరి రెండు పర్యాయాలు ఢిల్లీ పీఠాన్ని చేజిక్కించుకున్నారు. తాను స్థాపించిన ఆప్‌ని క్రమంగా విస్తరిస్తూ పోతున్నారు. ఢిల్లీ తర్వాత పొరుగున ఉన్న పంజాబ్‌లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. గోవాలో కూడా ఆప్ పోటీ చేసినా విజయం అందుకోలేకపోయింది. సమీప భవిష్యత్తులో ఆప్ నుంచే ముప్పు తప్పదన్న భయాన్ని బీజేపీలో కలిగించారు కేజ్రీవాల్. ఇదంతా ఒక్క రోజులోనో, ఏడాదిలోనో సాధ్యమైనది కాదు.. దీని వెనుక అతని దర్శనికత, పట్టుదల, అకుంఠిత దీక్ష, దక్షత, రాజనీతిజ్ఞత దాగున్నాయి.

హర్యానా టు హస్తినాపురి..

హర్యానాలోని ఓ కుగ్రామంలో పుట్టిన కేజ్రీవాల్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఢిల్లీకి ముఖ్యమంత్రి అయ్యారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన ఖరగ్‌పూర్ ఐఐటీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. కొంత కాలం టాటాస్టీల్స్ పనిచేసిన ఆయన.. 1993లో సివిల్స్‌లో నెగ్గి ఇండియన్ సర్వీస్‌లో చేరారు. అక్కడ తన తోటి ఐఆర్ఎస్ అధికారిణి సునీతను పెళ్లాడారు. నకిలీ రేషన్ కార్డుల కుంభకోణాన్ని బయటపెట్టేందుకు 1999లో పరివర్తన్ ఉద్యమాన్ని చేపట్టడంతో తొలిసారిగా ఆయన వెలుగులోకి వచ్చారు. ఆదాయ పన్ను, విద్యుత్తు, ఆహార, రేషన్ వస్తువుల పట్ల ఢిల్లీ ప్రజల పక్షాన కేజ్రీవాల్ పోరాడారు. ఈయన తన ఉద్యోగానికి రాజీనామా చేసి మరిన్ని సామాజిక సమస్యలపై పోరాటానికి సిద్దమయ్యారు. 2006లో పబ్లిక్ కాజ్ రిసెర్ఛ్ ఫౌండేషన్ స్థాపించబడింది.

అన్నాహజారేతో కలిసి..

2010లో ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు అన్నాహజారేతో కలిసి జన్‌లోక్‌పాల్ బిల్లు ఆమోదం కోసం పోరాడారు. ఈ ఉద్యమంతో కేజ్రీవాల్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. అవినీతికి వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో రాజకీయ జోక్యాన్ని అన్నా హజారే నిరసించారు. ఇదే అంశంపై అన్నా హజారేతో కేజ్రీవాల్ విభేదించారు. ప్రజాస్వామ్యం, అవినీతి గురించి తన ఆలోచనలు, అభిప్రాయాలను తెలియచేస్తూ స్వరాజ్ అనే పుస్తకాన్ని రాశాడు కేజ్రీవాల్. ఆ తర్వాతే 2012, నవంబర్ 26న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించారు. 2013లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసింది. తొలి ప్రయత్నంలోనే 70 సీట్లకు గాను 28 సీట్లను గెల్చుకుంది. ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాబడిన కాంగ్రెస్ షరతులతో ప్రభుత్వ మద్దతునివ్వడంతో కేజ్రీవాల్‌ను ఏర్పాటు చేసి తొలిసారి ఢిల్లీకి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే జన్‌లోక్‌పాల్ బిల్లు ఆమోదంలో వైఫల్యం చెందడంతో 49 రోజులకే సీఎం పదవికి రాజీనామా చేశారు. ఢిల్లీలో అప్పట్లో రాష్ట్రపతి పాలన విధించారు.

భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా..

16వ లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి మోదీపై పోటీచేశారు కేజ్రీవాల్. అయితే ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2015లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. 70 స్థానాలకు గాను 67 గెల్చుకుంది. తిరుగులేని మెజార్టీతో కేజ్రీవాల్ ఢిల్లీకి 7వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బంపర్ మెజార్టీతో అధికారంలోకి వచ్చారు. ఆయన పార్టీ 62 సీట్లను కైవసం చేసుకున్నది.

కేజ్రీవాల్‌పై కేంద్రానికి ఎందుకంత ఆగ్రహం..

తన హయాంలో ఢిల్లీ ప్రజలకు చేసిన సేవలు కేజ్రీవాల్‌ను తిరుగులేని నేతగా నిలబెట్టాయి. సర్కారీ స్కూళ్లను, దవాఖానలను ఆయన డిగ్రీ స్థాయిలో నిలిపి దేశానికే ఆదర్శంగా నిలిచారు. దీనికితోడు మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను కేజ్రీవాల్ విమర్శిస్తూ వచ్చారు. కేంద్రానికి వ్యతిరేకంగా పంజాబ్, హర్యానా రైతులు సుదీర్ఘ దీక్షకు పరోక్షంగా కేజ్రీవాల్ మద్దతు ఇస్తున్నాడని మోదీ సర్కారు అనుమానిస్తున్నది.

నిరాడంబరుడు..

అందరు రాజకీయ నాయకులలా కాకుండా కేజ్రీవాల్ చాలా నిరాడంబరంగా ఉంటారు. ఆయన పూర్తిగా శాఖాహారి, రాజకీయాలు మినహాయిస్తే ఆయన బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్‌కు అభిమాని, కామెడీ మూవీస్‌ను బాగా ఇష్టపడతారు. తన డెస్క్‌ను తానే స్వయంగా శుభ్రం చేసుకుంటారు. నౌకర్ల అవసరం లేకుండా తన పనులను తానే చేసుకుంటారు. మొత్తానికి తనదైన రాజకీయ శైలితో, వ్యక్తిగత క్రమశిక్షణతో ప్రజలకు సేవ చేయాలనే తపనతో దేశ రాజకీయాల్లో విలక్షణ నేతగా, అనితర సాధ్యుడిగా అరవింద్ కేజ్రీవాల్ నిలిచాడన్నది జనాభిప్రాయం.

## అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాభాగమే

అరుణాచల్‌ప్రదేశ్,అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం భారత్‌లోఅంతర్భాభాగ మేనని అగ్రరాజ్య అమెరికా మరో సారి స్పష్టం చేసింది. అరుణాచల్‌ను తాము భారత భూభాగంగా గుర్తిస్తున్నామని తెలిపింది. అరుణాల్‌ను దక్షిణ టిబెట్‌గా అభివర్ణిస్తున్న చైనా.. అది తమదేనంటూ ఆ దేశ సైన్యం ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో అరుణాచల్ భారత్‌లో అంతర్భాగంగా వాషింగ్టన్ గుర్తిస్తున్నదని అమెరికా రక్షణ శాఖ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ వెల్లడించారు.

## రాజకీయ హత్యలపై ఇసీ సీరియస్

అమరావతి: గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుంది. ఈ మూడు హింసాత్మక ఘటనలపై ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, కె.రఘువీరారెడ్డిల నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా వివరణ తీసుకున్నారు. ముగ్గురు ఎస్పీలు గురువాం సీఈవో మీనా ఎదుట హాజరుకాగా.. ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలు కాపాడే విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సూటిగానే ప్రశ్నించినట్లు సమాచారం. రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గం చాలా కాలంగా సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేశారని పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని నిలదీశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఈసీ నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఇచ్చిన వివరణల నివేదికలను సీఈవో కేంద్ర ఎన్నికల సంఘానికి పంపనున్నారు.

## ప్రధాని మోడీ సభలో భద్రతా వైఫల్యం

న్యూఢిల్లీ,ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న సభలో భద్రతా వైఫల్యంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాను కోరింది. త్వరగా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భాజపా, తెదేపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో పోలీసుల వైఫల్యం అడుగడుగునా కనిపించింది. పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తన యంత్రాంగంతో బందోబస్తు విధులు సమర్థంగా చేయించటంలో విఫలమయ్యారని విపక్షాలు ఆరోపించాయి. ప్రధాని సభలో జరిగిన తొక్కిసలాట, రభసే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నాయి. ప్రధాన వేదికకు సమీపంలో ఉన్న గ్యాలరీలోనే నీళ్ల సీసా విసరడం, వేదిక ముందు తోపులాట చోటుచేసుకున్నా పట్టించుకోలేదు. వీవీఐపీ, మీడియా గ్యాలరీల్లోకి కార్యకర్తలు చొచ్చుకువచ్చి తోపులాటకు దిగినా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. పోలీసుల వైఫల్యంపై ఫిర్యాదులు అందడంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది.

## హస్తినలో పైరవీలు..

న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ల కోసం తెలంగాణ కాంగ్రెస్ ఆశావహులు హస్తినబాట పట్టారు. అధిష్టానం పెద్దలను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు పడుతున్నారు. తమకు టికెట్ కేటాయించాలంటూ బయోడేటాలు పట్టుకుని కొందరు తిరుగుతుంటే, తమ పేరు ఢిల్లీ స్థాయిలో పరిశీలనలో ఉందని, మూడు పేర్లలో తనది ఒకటి అని కొందరు ప్రచారం చేసుకుంటున్నారు.వివిధ రాష్ట్రాల్లో అభ్యర్థులను ఖరారు చేసేందుకు మంగళ, బుధ వారాల్లో కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ వరుసగా భేటీలు జరుపుతున్న వేళ, ఆశావహులు టికెట్ దక్కించుకోవడం కోసం అష్టకష్టాలు పడుతున్నారు. అయితే గతంలో మాదిరిగా ఢిల్లీ స్థాయిలో పైరవీలను పార్టీ అధిష్టానం ప్రోత్సహించడం లేదు. శాస్త్రీయంగా నిర్వహించిన సర్వేలు, రాష్ట్ర నాయకత్వం సిఫార్సులు, అభ్యర్థుల బలాబలాలు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని గెలుపే పరమావధిగా బలమైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు అధిష్టానం కసరత్తు చేస్తోంది.ఈ క్రమంలో కొన్ని నియోజకవర్గాలపై ఫ్లాష్ సర్వే నిర్వహించిన అధిష్టానం, ఆ సర్వే ఫలితాల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేయాలని చూస్తోంది. కాంగ్రెస్ విడుదల చేసిన తొలి జాబితాలో తెలంగాణలోని 4 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. మిగతా 13 స్థానాల విషయంలో రాష్ట్ర నాయకత్వం తీవ్ర కసరత్తు చేసింది.మంగళవారం రాత్రి జరిగిన కాంగ్రెస్ సీఈసీ సమావేశంలో 5-6 స్థానాలపై రాష్ట్ర, జాతీయ నాయకత్వాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని, మిగతా స్థానాలపై మరో దఫా జరిగే సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్న ఆశావహులు ఢిల్లీలో మకాం వేసి అధిష్టానం పెద్దలను కలిసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ఢిల్లీలో సికింద్రాబాద్ ఆశావహులు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న సికింద్రాబాద్ నియోజకవర్గం ఢిల్లీలో హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన బొంతు రామ్మోహన్, దానం నాగేందర్ మధ్య గట్టి పోటీ నెలకొనగా, పార్టీలో మొదటి నుంచి మరికొందరు నేతలు ఢిల్లీ చేరుకుని వలస నేతలకు టికెట్లు ఇవ్వొద్దని అధిష్టానాన్ని కోరుతున్నారు. తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులుగా ఉన్న ఎం. వినోద్ రెడ్డి, ఆడిటర్ బోనుమల్ల వేణుగోపాల స్వామి, విద్యాసంస్థల అధినేత్రి విద్యా స్రవంతి తదితరులు కూడా టికెట్లు ఆశిస్తున్న విషయం తెలిసిందే.వీరిలో వేణుగోపాల స్వామి కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో అధిష్టానం పెద్దల చుట్టూ తిరిగి ప్రయత్నాలు చేసుకోగా.. తాజాగా వినోద్ రెడ్డి, బొంతు రామ్మోహన్ ఢిల్లీలో మకాం పెట్టారు. పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న తనకే టికెట్ ఇవ్వాలని వినోద్ రెడ్డి కోరుతుండగా.. సామాజిక సమీకరణాల ప్రకారం తనకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని బొంతు రామ్మోహన్ చెబుతున్నారు.అధిష్టానం సైతం బొంతు రామ్మోహన్ అభ్యర్థిత్వానికే తొలుత మొగ్గుచూపింది. మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన బొంతు రామ్మోహన్ భార్య యాదవ సామాజికవర్గానికి చెందినవారు కావడంతో.. బీసీల్లో అధిక సంఖ్యలో ఉన్న ఈ రెండు వర్గాల ఓట్లను ఆకట్టుకోవచ్చని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. అయితే బొంతు అభ్యర్థిత్వంపై పార్టీలో మొదటి నుంచి ఉన్న అంజన్ కుమార్ యాదవ్ కుటుంబం, అనుచరుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనట్టు తెలిసింది.బొంతు రామ్మోహన్ గెలుపొందితే మరో 2 దశాబ్దాల పాటు సికింద్రాబాద్‌లో పాతుకుపోతారన్న అభిప్రాయంతో అంజన్ కుటుంబం తనను వ్యతిరేకిస్తోందని బొంతు భావిస్తున్నారు. ఇదే సమయంలో మున్నూరు కాపు వర్గానికే చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ గూటికి తిరిగి రావడంతో ఆయన్ను కూడా అధిష్టానం పరిశీలిస్తోంది. నగరంలో గతంలో బలమైన కాంగ్రెస్ నేతల్లో ఒకరిగా ఉన్న దానం నాగేందర్ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డికి గట్టి పోటీ ఇవ్వడమే కాదు, ఓడించే సత్తా కూడా ఉందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.ఒకవేళ ఓడిపోయినా ఆయనకు మంత్రి పదవి ఇస్తామని భరోసా ఇచ్చి లోక్‌సభ ఎన్నికల బరిలో దింపేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో బొంతు రామ్మోహన్ ఢిల్లీ చేరుకుని అధిష్టానం పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. అంతిమంగా ఇద్దరిలో అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందన్నది ఆసక్తికరంగా మారింది.మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) కూడా గత కొన్నాళ్లుగా ఢిల్లీలోనే మకాం వేశారు. దేశంలో ఎక్కడికైనా సరే రైల్లో మాత్రమే ప్రయాణించే జగ్గారెడ్డి,

# కంటోన్మెంట్‌లో పోటీకే కాంగ్రెస్ నిర్ణయం



హైదరాబాద్,రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఉపఎన్నిక కూడా జరగనుంది. ఎమ్మెల్యే లాస్య నందిత ప్రమాదంలో చనిపోవడంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఉపఎన్నిక అనివార్యమైంది. లోక్ సభతో పాటే ఉపఎన్నిక జరగనుంది. అయితే ఏకగ్రీవానికి సహకరించాలని లాస్య నందిత కుటుంబం కోరుతోంది. కానీ రాజకీయ పార్టీలన్నీ పోటీ చేయడానికే సిద్ధమవుతున్నాయి. ఈ స్థానంలో పోటీ చేయడానికి కాంగ్రెస్ సిద్ధమైంది. ఇందు కోసం అభ్యర్థిని రెడీ చేసుకుంది. గత ఎన్నికల్లో బిజెపి తరపున పోటీ చేసిన శ్రీగణేష్ అనే లీడర్ ని పార్టీలో చేర్చుకున్నారు. గద్దర్ కుమార్తెను గత ఎన్నికల్లో నిలబెట్టారు కానీ ఆమె మూడో స్థానంలో నిలిచారు. ఈ సారి కూడా గద్దర కుమార్తెకు ఛాన్స్ ఇవ్వాలనుకున్నా బలమైన అభ్యర్థిని నిలబెట్టాలన్న ఉద్దేశంతో కంటోన్మెంట్ ప్రాంతంలో మంచి పరిచయాలు ఉన్న శ్రీగణేష్ అనే నేతను కాంగ్రెస్ ఆకర్షించింది. టిక్కెట్ హామీ ఇచ్చి ఆయనను పార్టీలో చేర్చుకున్నారు.మామూలుగా ఎంఎల్ఎ చనిపోతే వారి కుటుంబసభ్యులకు టిక్కెట్ ఇస్తే రాజకీయ పార్టీలు పోటీని పెట్టవు. ఏకగ్రీవానికి సహకరిస్తాయి. కానీ ఈసారి పార్లమెంట్ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. అభ్యర్థిని పెట్టకపోతే పార్లమెంట్ స్థానం పైనా ప్రభావం చూపుతుంది. అందుకే కాంగ్రెస్ పోటీ పెట్టాలని డిసైడైంది. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఈ సారి హెూరాహెూరీ పోరు ఉంటుందని ఓ నియోజకవర్గంలో గుర్తు లేకుండా సమస్య వస్తుందని కాంగ్రెస్ పార్టీలు పోటీ నిర్ణయానికి వచ్చినట్లుగా చూపుతాయి. బిజెపి కూడా పోటీ పొట్టాలనే నిర్ణయించుకుంది. శ్రీగణేష్‌నే అభ్యర్థిగా పెట్టాలని అనుకున్నారు. కానీ పార్టీ మారిపోయింది.. దీంతో కొత్త అభ్యర్థిని ఎంపిక చేసుకోవాల్సి ఉంది. బిఆర్ఎస్ దానిపై ఎవర్ని నిలబెడతారన్న స్పష్టత లేదు. లాస్య నందిత సోదరి లాస్య నివేదిత తనకే సీటివ్వాలని కోరుతున్నారు.మీడియా ముందుకు వచ్చి విజ్ఞప్తి చేశారు. త్వరలో కెసిఆర్‌ను కలుస్తానని చెప్పారు. అయితే యువనేత క్రిషాంక్ తనకు చాన్సివ్వాలని గట్టిగా పట్టుబడుతున్నారు. బిఆర్ఎస్ చీఫ్ ఎవరికి చాన్సిస్తారో ఇంకా స్పష్టత రాలేదు. సాయన్న, లాస్యనందిత కుటుంబసభ్యులకే ఛాన్స్ ఇస్తే సానుభూతి పవనాలతో ఈజీగా గెలవొచ్చని అంచనా వేస్తున్నారు.

# ఆప్ నిర్వీర్యమే లక్ష్యమా?

న్యూఢిల్లీ,సామాన్యుడి పార్టీగా అవతరించి దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీలో మూడుసార్లు అధికారంలోకి వచ్చి పట్టు సాధించిన తర్వాత పంజాబ్‌లో అనూహ్య విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో 12.92 శాతం ఓట్లు, ఐదు ఎమ్మెల్యేలను గెలిచి బీజేపీకి సవాల్ విసిరే స్థాయికి చేరింది. గోవాలో గణనీయ ఫలితాలను అందుకుంది. జాతీయ పార్టీగా గుర్తింపు సాధించి బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగే ప్రయత్నాల్లో ఉంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి ఆమ్ ఆద్మీ పార్టీ కొరకరాని కొయ్యగా మారిపోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీలో చిత్తుగా ఓడించింది. ఈ నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీని బీజేపీ పెద్దలు లక్ష్యంగా చేసుకున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఆప్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పరిశోధనలు సాగిస్తున్న పెద్దలు పావులు కదుపుతున్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో అడ్డుకునే వ్యూహమా ?

ముందుగా సత్యేందర్ జైన్‌ను, ఆ తర్వాత మనీష్ సిసోడియాను, ఇప్పుడు కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ఆ పార్టీ శ్రేణులు ఢీలా పడేలా చేయాలనే బీజేపీ వ్యూహం ఉందనే అనుమానాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉంది. ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, గోవా, హర్యానా, అస్సాంలోనూ పోటీ చేయాలని నిర్ణయించింది. కేజ్రీవాల్‌ను



అరెస్టు చేస్తారనే ప్రచారం దాదాపు ఏడాదిగా ఉండగా.. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వేళ అరెస్టు చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర ఉందని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు.

పార్టీని నడిపించేది ఎవరు ?

ఆమ్ ఆద్మీ పార్టీకి కేజ్రీవాలే కన్వీనర్. ఆయనే స్టార్ క్యాంపెయినర్. ఆయన అరెస్టుకు పెద్ద దెబ్బ. కేజ్రీవాల్ అరెస్టుతో ఆయన స్థానంలో ఆయన భార్య సునీత పార్టీ పగ్గాలు ఏర్పాటు చేశారనే ప్రచారం ఉంది. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఢిల్లీ మంత్రి ఆతిశీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

# ఎర్రబెల్లికి బిగుస్తున్న ఉచ్చు..?

వరంగల్ :ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఉచ్చు బిగుస్తుందా? అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఆ దిశగానే విచారణ జరగడాన్ని ఉదాహరణగా చూపుతున్నారు. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును అరెస్టు చేసి విచారణ చేస్తున్న నేపథ్యంలో 'ఎర్రబెల్లి'తో సన్నిహితంగా ఇప్పటి వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి నలుగురు పోలీసు అధికారులను విచారణ అధికారులు తీసుకువెళ్లినట్టు సమాచారం. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి ఎర్రబెల్లి పేరు కూడా ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విచారణాధికారులు తీసుకుపోయిన వారిలో గతంలో పాలకుర్తి ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసిన అధికారులు ఉండటం గమనార్హం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసు అధికారుల పోస్టింగ్‌లు స్థానిక ఎమ్మెల్యే సిఫారసులతోనే జరిగాయని గతంలో వార్తలు వచ్చిన విషయం విదితమే. ఈ క్రమంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎర్రబెల్లి పేరు వినిపిస్తోంది. దాంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. డీఎస్పీ ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు కావడంతో తెర వెనుక వున్న పెద్దల జాబితాను విచారణ అధికారులు వెలికితీసే ప్రయత్నం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రుల హస్తం వుండే అవకాశమున్నట్టు ప్రచారం జరుగుతోంది.

'ఎర్రబెల్లి' వర్గీయుల్లో ఆందోళన

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇటీవల తాను పార్టీ మారడం లేదని స్పష్టం చేస్తూ తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. ఇదే సందర్భంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు 'ఎర్రబెల్లి' స్వగ్రామం పర్వతగిరితో బంధుత్వం ఉంది. ఎర్రబెల్లి వ్యాఖ్యలు ఆయన అనుచరుల్లో, బీఆర్ఎస్ శ్రేణుల్లో కలకలం సృష్టించింది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి విచారణకు హాజరైన ఆ నలుగురు



పోలీసు అధికారులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు అత్యంత సన్నిహితులని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ కేసులో ఇంకెవరి ప్రమేయం బహిర్గతమవుతుందోనన్న భయాందోళన బీఆర్ఎస్ కార్యకర్తల్లో ఉంది.

బీఆర్ఎస్‌లో స్తబ్ధత

రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు బీఆర్ఎస్‌కు ప్రతికూలంగా మారాయి. ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావడంతో ఆ పార్టీలో స్తబ్ధత నెలకొంది. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఢిల్లీలోనే మకాం వేశారు. దీంతో పార్టీ నేతలు మౌనంగా వుండిపోయారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలోనూ అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటుండటంతో ఏ కేసు ఎవరి మెడకు చుట్టుకుంటుందోనన్న భయాందోళన పార్టీ శ్రేణుల్లో వుంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య వున్న రాజకీయ వైరుధ్యం నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో తనను ఇరికిస్తారేమోనన్న ఆందోళనలో వున్నట్టు కనిపిస్తుంది.

# ఇసిల నియామకంలో స్టే ఇవ్వలేం



న్యూఢిల్లీ, ఇసిల నియామకం అంశంలో స్టే ఇచ్చేందుకు సుప్రీం నిరాకరించింది. ఇద్దరు కమిషనర్ల నియామకాన్ని కూడా తప్పుపట్టలేమని తేల్చి చెప్పింది. లోక్‌సభ ఎన్నికల ముందు ఈసీల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఇటీవల ఈసీలుగా బాధ్యతలు చేపట్టిన మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఈసీల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సీజేఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సీజేఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది. ఇదిలావుంటే భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యుడిగా లేని ఎంపిక కమిటీ నూతన ఎన్నికల కమిషనర్లను నియమించడం సరైందేనని సుప్రీంకోర్టులో కేంద్రం పేర్కొంది. 2023 చట్టంలో సీజేఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది. ఈ మేరకు న్యాయమంత్రిత్వశాఖ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణపత్రం దాఖలు చేసింది. 2023 చట్టం ప్రకారం హడావుడిగా కొత్త ఈసీల నియామకం జరిపామన్నది సరికాదని స్పష్టం చేసింది. ఎంపిక కమిటీలో న్యాయసభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం లేదా ఏ సంస్థ అయినా స్వతంత్రంగా ఉంటుందనుకోవడం అపోహ అని పేర్కొంది. పూర్తి కార్యనిర్వాహక విచక్షణతో నియమించిన కాలంలోనూ ఎన్నికల కమిషనర్లు తటస్థంగా, ప్రభావవంతంగా విధులు నిర్వహించారు. ఒక ఉన్నత రాజ్యాంగ కార్యాలయంగా ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు రాజ్యాంగంలోనే రక్షణ ఉంది. అది ఆయనకు నిష్పక్షపాతంగా పనిచేసే అవకాశం కల్పిస్తుందని తెలిపింది. ఈసీల ఎంపిక కోసం రూపొందించిన జాబితాను విపక్షాలతో పంచుకోలేదన్న ఆరోపణలను మంత్రిత్వశాఖ కొట్టిపారేసింది. ఈ నెల 13నే లోక్‌సభలో విపక్షనేత అధీర్ రంజన్ చౌధరీకి జాబితాను సమర్పించామని తెలిపింది. అందులోంచే నూతన ఈసీల నియామకం జరిగిందన్న విషయాన్ని గుర్తుచేసింది. ఇటీవల ఖాళీ అయిన రెండు ఎన్నికల కమిషనర్ల పదవులను మాజీ ఐఏఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్‌లతో 2023 చట్టం ప్రకారం ఏర్పాటైన కొత్త కమిటీ భర్తీ చేసిన సంగతి తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలు - సర్వీసు షరతులు, పదవీకాలం చట్టం-2023ను ప్రజాస్వామ్యయుతంగా, అందరినీ కలుపుకొనేలా రూపొందించామని పిటిషన్‌లో న్యాయమంత్రిత్వశాఖ తెలిపింది. 2023 చట్టం రూపొందకముందు ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ప్రధాని, సీజేఐ, విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సీజేఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని కాంగ్రెస్ నేత జయా ఠాకుర్‌తో పాటు ప్రజాస్వామ్య సంస్కరణ సంఘం (ఏడీఆర్) సవాల్ చేసింది.

# ధరణిపై త్వరలో శ్వేతపత్రం

హైదరాబాద్ : ఐదు ఎకరాల వరకు రైతుబం ధు నగదును ఈ రెండు రోజుల్లో జమ చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. మంత్రి పొంగులేటి విలేకరులతో గురువారం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలో ఏ దీ రహస్యం లేదన్నారు. త్వరలోనే ధరణిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు. ధరణి అక్రమాలను వివరాలతో సహా బయటపెడతామని ఆయన చెప్పారు. ధరణికి సంబంధించి తన వద్ద మరిం త సమాచారం ఉందన్నారు. కోదండ రెడ్డి చె ప్పిన దానికంటే ధరణిలో ఎక్కు వ అక్రమాలు జరిగాయని ఆయన అన్నారు. ధరణిలో ఉపయోగ పడే అంశాలను ఉంచుతామని, దాని స్థానంలో భూమాత పోర్టల్ ను తీసుకొస్తామని ఆయన తెలిపారు. ధరణితో పాటు స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ శాఖలో రెండు సంవత్సరాలు దాటిన అధికారులను మొత్తం బదిలీ చేస్తామన్నారు. మేడిగడ్డ అవినీతిలో బాధ్యులను వదిలిపెట్టబోమని ఆయన హెచ్చరించారు. కాళేశ్వరం ఫలితం ఎవరికీ దక్కిందో అందరికీ తెలిసిందేనన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంబంధించి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో చర్చించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి ఫోన్లు ట్యాపింగ్ చేయడం లేదన్నారు. మా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ ఉండదని మంత్రి పొంగులేటి అన్నారు. తాము అధికారం చేపట్టిన రెండు,మూడు రోజుల్లోనే పవర్ షట్‌డౌన్ చేయాలని కొందరు అధికారులు, ప్రతిపక్ష నాయకులు ప్లాన్ చేశారని ఆయన మండిపడ్డారు. దానిని తాము అధిగమించామని, ఆ పరిస్థితుల నుంచి తాము బయట పడ్డామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ డబుల్ డిజిట్ ఎంపి సీట్లు గెలవబోతుందన్నారు. తెలంగాణలో 14 ఎంపి సీట్లు ఈజీగా గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒకటి రెండు ఎంపి సీట్లు గెలిస్తే గొప్ప అనుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూస్తామన్నారు. డిసెంబర్‌లోనే రాబోయే ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత తమపై ఉందని, కానీ, చేయాల్సిన పనులు చేయకుండా ప్రతిపక్ష నాయకులు బాధ్యత విస్మరించి తమపై రాళ్లేయడం తగదన్నారు. జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటి ఫొటోలు, వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

పార్టీలోకి ఎవరిని తాము రమ్మని అడగడం లేదు

కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, మాకు ఎంఐఎం మద్దతు తెలపుతుందన్నారు. ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి రమ్మని తాము ఎవరిని అడగటం లేదని వారే స్వచ్ఛందంగా వస్తున్నారన్నారని ఆయన తెలిపారు. తాము గేట్లు ఎత్తలేదని, ఎత్తితే వరద ఆగదని, తాము చెప్పిందే చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గత పాలకుల అవినీతి మీద పోరాడుతూనే దెబ్బతిన్న వ్యవస్థను దారిలో పెడుతున్నామన్నారు. జీతాల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయిన మాట




వాస్తవమేనని, ఆ దిశగా పరిష్కారం కోసం పనిచేస్తున్నామన్నారు. తాను బిజెపితో టచ్‌లో ఉన్నానని అనడం కరెక్ట్ కాదన్నారు. బిజెపిలో ఎవ్వరితో తాను టచ్‌లోకి వెళ్లలేదుదని, అదంతా ప్రచారమని ఆయన తెలిపారు. ప్రధానిని కలిస్తే పొల్యూట్ అయినట్టు కాదన్నారు. కాచిన చెట్టుకే రాళ్ల దెబ్బలు అని తనను ట్రోల్ చేస్తున్నారన్నారు.

## పీఎం కిసాన్‌పై లోక్‌సభ ఎన్నికల ఎఫెక్ట్

న్యూఢిల్లీ,ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం అనేది వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు ఆదాయ మద్దతును అందించే రైతుల సంక్షేమ పథకం. ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఒక్కో కుటుంబానికి రూ.6000 చొప్పున కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనం కల్పిస్తుంది. ఫిబ్రవరి 28న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 16వ విడతను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. మొత్తం రూ. 6,000 వార్షిక మొత్తంలో ప్రధానమంత్రి ఈ విడత రూ. 2,000 చొప్పున 9 కోట్ల మంది రైతుల ఖాతాలకు బదిలీ చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రధాని మోదీ విడుదల చేసిన మొత్తం రూ. 21 వేల కోట్లకు పైగా ఉంది. పీఎం-కిసాన్‌లో 9,01,67,496 మంది రైతులు లబ్ధి పొందారు. అయితే పీఎం కిసాన్ 17వ విడత సొమ్ము త్వరలోనే కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేయనుంది. పీఎం కిసాన్ 17వ విడత నిధులు పొందాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. పీఎం కిసాన్ వెబ్ సైట్ ప్రకారం పీఎం కిసాన్ నమోదు చేసుకున్న అర్హులైన రైతులకు ఈ-కేవైసీ తప్పనిసరి. పీఎం కిసాన్ పోర్టల్లో ఓటీపీ -ఆధారిత ఈ-కేవైసీ అందుబాటులో ఉంది. బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీ కోసం రైతులు సమీపంలోని సీఎస్‌సీ కేంద్రాలను కూడా సంప్రదించవచ్చు.పీఎం-కిసాన్ పథకం షెడ్యూల్ ప్రకారం వాయిదాలు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి విడుదల చేస్తారు. గత ఏడాది నవంబర్లో విడుదల కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో 16వ విడత విడుదలైంది

# సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం

హైదరాబాద్,బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అనుములకి ఎనుములకి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్రపురి సొసైటీలో జరిగిన అవినీతికి సీఎం రేవంత్ రెడ్డికి ఏంటి సంబంధమని ఆయన ప్రశ్నించారు. ఎప్పుడైనా రేవంత్ సోదరులలో మహేంద్ర రెడ్డి అనే పేరు విన్నారా..? అని ఆయన ప్రశ్నించారు. నిజంగా మీ దగ్గర ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి తప్పకుండా వారిపై మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిజంగా తప్పు చేస్తే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని వదిలిపెట్టదన్నారు. కానీ అనవసరంగా కావాలని ఆరోపణలు చేస్తే చూస్తూ ఉరుకోమని, బీఆర్ఎస్ కి చిత్తశుద్ధి ఉంటే మిరే కదా గతంలో ప్రభుత్వం ఉంది మరి ఎందుకు చర్యలు తీసుకోలేదు..? అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'అసలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు మేము ఏమి చేయలేదు అన్నట్లు మాట్లాడుతున్నారు. గతంలో మీడియా ను ,సోషల్ మీడియా ను బీఆర్ఎస్ కేసీఆర్ ఎలా అణిచివేశారో అందరికి తెలుసు. హుజురాబాద్ లో నా ఫోన్ తీసుకొని కేస్ పెట్టింది మర్చిపోయారు. పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరిన మిర్చి రైతులకు సంకెళ్లు వేసిన సంఘటన అప్పుడే మర్చిపోయారా.. ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపుతారని ధర్నా చౌక్ ఎత్తేసిన్నపుడు మాట్లాడని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇంట్లోకి వచ్చి అరెస్ట్ లు చేసిన సంఘటనలు మర్చిపోయారా.. నేను మాజీ సీఎం కేసీఆర్ గారి పుట్టిన రోజు చేస్తే.ఒక గాడిదకు ఫోటో వేస్తే గడిగా దొంగతనం జరిగిందని సుమోటోగా కేసులు పెట్టారు. నేను చేసిన కార్యక్రమం ఒకదగ్గరైతే సుమోటోగా రెండు చోట్లా కేసులు పెట్టారు. పోలీస్ స్టేషన్ తీసుకెళ్ళకుండా ఒక అధికారి ఇంటిపై రూమ్ లో లాక్ చేసి పెట్టారు. ఈ రోజు మీ పోస్ట్ పై ఫిర్యాదు చేస్తూ పోలీసులు వారిపని వారు చేశారు. మాది ప్రజా ప్రభుత్వం మీ బీఆర్ఎస్‌ల కాదు.. తప్పు చేసింది ఎవరైనా ఉరుకోము. కానీ ఆధారాలతో రండి ఊరికే బురదజల్లే ప్రయత్నం చేస్తే మాత్రం చూస్తూ ఉరుకోము. మేము బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ లుగా ఉన్నాము ఏమైనా మాట్లాడొచ్చు అంటే కుదరదు%ోా% లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రభుత్వం చూస్తూ ఉరుకోదు తనపని తను చేసుకుపోతుంది. భజనలు చేయడం మానుకోండి. అనవసరంగా మా సీఎం గారి పై లేనిపోని ఆరోపణలు చేస్తే వదిలిపెట్టము. క్రిశాంక్ అన్న మీరు



ఎప్పుడు మాలగా చెప్పలేదు. నేను మీడియా ముందు చెప్తున్నాను ఆధారాలు తీసుకొని అమరవీరుల స్థూపం వద్దకు రండి. డీజీపీ ఆఫీస్ కు వెళ్దాం..ఎవరు తప్పు చేసిన చర్యలు తీసుకుంటారు. క్రిశాంక్ అన్న కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇద్దరం కలిసి ఉద్యమాలు చేస్తే ఇద్దరి పై కేసులు పెట్టిన విషయం మర్చిపోయారా.. అవస్తవాలు చెప్పడం మానుకోండి.. మీరు కేటీఆర్ ,కవిత ఆ కుటుంబం మెప్పు పొందలనుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి జరుగాకపోయి జరిగిందని చెప్పుకోండి. మీకు కావాల్సిన ఎమ్మెల్యే టికెట్ కోసం ఇలా మా ప్రభుత్వం పై అవస్తవాలు మాట్లాడడం మానుకోండి. కానీ మా సీఎం గారికి పై అనవసరంగా ఆరోపణలు చేయకండి. ఇలా అనవసరమైన ఆరోపణలు సోషల్ మీడియా లో చేస్తే ప్రభుత్వం తన పని తాను చేసుకొనిపోతుంది.' అని బల్మూరి వెంకట్ వ్యాఖ్యానించారు.

## ౹౹౹శాతం హామీల అమలు బూటకం

అమరావతి,99 శాతం హామీల అమలంటున్న జగన్ మాటలు బూటకమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ఆయన ఎక్స్ వేదికగా ఏపీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. జగన్ ప్రతిపక్ష నేతగా నాడు ఇచ్చిన 99 హామీలను ఎక్స్‌లో ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఓట్లు అడగడానికి వస్తున్న జగన్ రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి అంటూ చంద్రబాబు డిమాండ్ చేశారు. 5 ఏళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు,

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com